కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
సబ్ ఎడిటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 285 విశాఖపట్నం, 30 ఆగస్టు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఎయిర్‌పోర్టు ముంపు సమస్యపై కలెక్టర్ సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వర్షాకాల సమయంలో విశాఖ ఎయిర్ పోర్ట్ పరిసరాలు వర్షపు నీటితో ముంపునకు గురి అవుతున్నందున, దీని నివారణకు అవసరమైన చర్యలు ఉమ్మడి భాగస్వామ్యంతో చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు . మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో విశాఖపట్నం ఎయిర్ పోర్ట్, ఐఎన్ఎస్ డేగా, జివిఎంసి, పోర్ట్ ట్రస్ట్, ఇరిగేషన్ ,నేషనల్ హైవే తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ పరిసరాలు వర్షాకాల సమయంలో తరచుగా అధిక వర్షపాతం మరియు మేఘాధి గెడ్డ డ్యామ్ నిండినప్పుడు నీరు అధికంగా చేరడం వలన ఎయిర్ పోర్ట్ పరిసరాలు ముంపుకు గురవుతున్నాయని, ఈ సమస్యను అధిగమించడానికి వివిధ శాఖలు ఉమ్మడి భాగస్వామ్యంతో చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ముంపు సమస్యకు గల కారణాలను ఇరిగేషన్ శాఖ

(మిగతా 2లో)

జమ్మూ కశ్మీర్‌కు కేంద్రపాలిత హోదా కొనాల్సే ....

కేంద్ర ప్రభుత్వం సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌కు ఉన్నటువంటి కేంద్ర పాలిత హోదా శాశ్వతం కాదని తెలిపింది. అయితే ఇందుకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఆగస్టు 31న ధర్మాసనం ముందు పెడతామని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించేందుకు ఏదైనా కాల పరిమితి ఉందా.. అని సుప్రీం కోర్టు ప్రశ్నించగా.. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా సమాధానం ఇచ్చింది. ఇక వివరాల్లోకి వెళ్తే ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ కొనసాగించింది. ఈ సందర్భంగా వాదనలు విన్న చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యంగ ధర్మాసనం.. జమ్మూ కశ్మీర్‌లో ఉన్న ఎన్నికల ప్రజాస్వామ్యం చాలా ముఖ్యమైనదని తెలిపింది. రాష్ట్ర హోదా పునరుద్ధరణ ఎంతో కీలకమని తెలిపిన సుప్రీం ధర్మాసనం.. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక ఉందని ప్రశ్నలు అడిగింది. అయితే ఇందుకు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందించారు. జమ్మూకశ్మీర్‌కు కేంద్ర పాలిత హోదా అనలు శాశ్వతం కాదని తెలిపారు. అలాగే లద్దాఖ్‌కు సంబంధించినంత విషయానికి వస్తే

(మిగతా 2లో)

బావిలో పడిన ఆవును కాపాడిన గిరిజనులు

అది ఏజెన్సీ ప్రాంతం.. మేత కోసం వెళ్ళింది ఆ మూగ జీవం. దారి మధ్యలో ఉన్న ఓ బావిలో పడి పోయింది ఆవు. బయటకు రావాలంటే.. ముప్పై అడుగుల బావి. పోనీ లోపల ఉండాలంటే ఆహారం లేదు. ఇలా రెండు రోజులు గడిచి పోయాయి. గాయాలు, ఆకలితో నిరసించి పోయింది. ఇక ఓ గ్రామస్తుడు చూసి స్థానికులకు సమాచార మిచ్చాడు. దింతో.. మూడు గంటలు కష్టపడ్డారు. అల్లూరి జిల్లా ఏజెన్సీలో బావిలో పడి విలవిలాడుతున్న

(మిగతా 2లో)

ఇస్రో చైర్మన్‌కు శ్రీశ్రీ రవిశంకర్ ఆశీర్వాదం

వాషింగ్టన్: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3.. జాబిల్లిపై తన అసలు పనికి శ్రీకారం చుట్టింది. విక్రమ్ ల్యాండర్ మాడ్యుల్ నుంచి ఇవరకే బయటికి వచ్చి చంద్రుడి ఉపరితలంపై అడుగు పెట్టిన ప్రజ్ఞాన్ రోవర్.. తన పని తాను చేసుకోవడాన్ని మొదలు పెట్టింది. ఇక రోవర్ ద్వార చంద్రుడి మీదికి పంపించిన పేలోడ్స్ అన్నీ కూడా సక్రమంగా పని చేస్తున్నాయి. పేలోడ్స్ అన్నీ స్విచ్ ఆన్ అయ్యాయి. వాటి ద్వారా చంద్రుడి దక్షిణ ధృవం ఉపరితలానికి సంబంధించిన పూర్తి సమాచారం, డేటా బెంగళూరులోని ఇస్రో కమాండ్ కంట్రోల్ స్టేషన్‌కు అందడం ఆరంభమైంది. ఇదే ఊపులో సూర్యుడిపై ప్రయోగాలకు పూనుకుంది ఇస్రో. దీనికోసం ఆదిత్య ఎల్1 ను ప్రయోగించడానికి రంగం సిద్ధం చేసింది. సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం 11:55 నిమిషాలకు తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలో గల సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఈ శాటిలైట్‌ను

(మిగతా 2లో)

విశాఖ కంటైనర్ టెర్మినల్ వద్ద మత్స్యకారుల ఆందోళన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని కంటైనర్ టెర్మినల్ (వీసీటీ) వద్ద మత్స్యకారులు ఆందోళన చేపట్టారు. టెర్మినల్‌కు భూములు అప్పగించిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ ధర్నాకు దిగారు. దీంతో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

2002లో విశాఖ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటు సమయంలో ఒక్కో కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలం, రూ.లక్ష పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని.. వాటిని అధికారులు నెరవేర్చాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. ఆందోళనకారుల ధర్నా దృష్ట్యా కంటైనర్ టెర్మినల్‌కు వెళ్లే ప్రధాన మార్గాన్ని మార్గాన్ని పోలీసులు దిగ్బంధించారు. మత్స్యకారుల ఆందోళనకు తెదేపా, సీఐటీయూ నేతలు మద్దతు తెలిపారు. విశాఖ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు తాతాజి, సీఐటీయూ నేత నుబ్బరావు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు, పార్టీ కార్యకర్తలకు దూరంగా పవన్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు నాడు కూడా సినిమా షూటింగ్ లో బిజిగా గడపనున్నారు. ఇప్పటికే వారాహి జైత్రయాత్రకు స్మాల్ బ్రేక్ ఇచ్చిన పవన్ కళ్యాణ్.. మరికొన్ని రోజుల పాటు షూటింగ్ లోనే ఉండనున్నారు. దీంతో ఆయన మంగళగిరి కార్యాలయానికి కూడా రావడానికి మరింత సమయం పడుతుందం టున్నారు పార్టీ నేతలు..వరుసగా మూడు విడతలు వారాహి యాత్ర నిర్వహించిన పవన్ కళ్యాణ్.. ఇకపై నెలలో సగం రోజులు సినిమాలకు,సగం రోజులు రాజకీయాలకు కేటాయించాలని నిర్ణ యించారు. దీంతో ఈసారి ఆయన పుట్టినరోజుకు కూడా పార్టీ నేతలకు, కార్యకర్తలకు ఆయన దూరంగా ఉండనున్నారు. సెప్టెంబర్ రెండో తేదీన పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు.అయితే గతంలో కంటే ఈ ఏడాది భారీగా వేడుకలు నిర్వ హించాలని పార్టీ నేతలు,కార్యకర్తలు భావించారు. కానీ షూటింగ్ లతో బిజిగా ఉండటంతో ఆయన అందుబాటులో ఉండటం లేదని పార్టీ నేతలు చెబు తున్నారు. కానీ పవన్ మనసుకు తగ్గట్టు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కేడర్ కు నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. బర్త్ డే సెల బ్రేషన్స్ పేరిట దుబారా ఖర్చు కాకుండా పది మందికి సేవ

(మిగతా 2లో)

జై హనుమాన్ జై హనుమాన్



కంచిపరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి

శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామి

పరివ్రాజక పరమాచార్య
శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి వారి దివ్య ఆశీస్సులతో
అఖండ హనుమాన్ చాలీసా పారాయణం
తేది : 02 సెప్టెంబరు సాయంత్రం 6 గంటల నుండి
3 సెప్టెంబరు సాయంత్రం 6 గంటల వరకు
వేదిక : శ్రీ శంకరమఠం, డైమండ్ పార్కు వద్ద, విశాఖపట్నం.

మనదేవాలయాలు - మన హక్కు: జీవీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హిందూ దేవాలయాలలో అన్యమతస్థులను పదవులలోనూ, ఉద్యోగాలలోనూ నియమించడం మతాన్ని అవహేళన చేయడమేనని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో చేయరాని తప్పులు చేస్తోందని, ఇందుకు ఫలితం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. టీటీడీ పాలక మండలి నియామకంలో తీవ్రమైన తప్పులు జరగడం మొదటిసారి కాదు. టీటీడీ ప్రపంచ వ్యాప్త పవిత్ర అారాధ్యనీయ పుణ్యక్షేత్రం. టీటీడీ విషయంలో ఇలా ప్రతిసారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వలన ఏదొక వివాదం వస్తుంది. ఎమ్మెల్యే టికెట్లకు అన్నిరకాల నేపథ్యాలన్ని పలు రకాలుగా పరీక్షించే మీరు టిటిడి విషయంలో ఇంత నిర్లక్యం దేనికి? ఇది నిర్లక్యమా లేక కావాలని చేసేటువంటి చర్యనా? తిరుమల పవిత్రతను మీరు భంగపరిచేలా నిర్ణయాలు చేస్తున్నారు. టీటీడీ నియామకాల విషయంలో పీఠాధిపతులను ఎందుకు సంప్రదించరు? దేవాలయ నిర్వహణ బాధ్యతలో ఉన్నవారు కేవలం స్వామివారి పై భక్తి భావంతో ఉండే వారికి తప్ప నిర్లక్యంగా చులకనభావంతో ఉండేవారికి స్థానం లేదని మీకు తెలియదా? స్వామి సన్నిధిలో పనిచేసేవారు ఆలయ నిర్వహణ బాధ్యతల్లో ఉన్నవారు కేవలం హిందూ ధర్మం పట్ల పూర్తి శ్రద్ధ,భక్తి భావాలు కలిగిన వారే ఉండాలని కచ్చితంగా నిబంధన ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

మీరు లాబీయిస్టులకు రాజకీయ పునరావాసం కింద టీటీడీని ఉపయోగించుకోవడం తీవ్ర తప్పిదం. శ్రీశైలం, కనకదుర్గ అమ్మవారి ఆలయం, సింహాచలం కావచ్చు ఇవన్నీ కూడా ఈ రకంగానే నిర్లయించబడుతున్నాయి. హిందూ దేవాలయాల పవిత్రతను దెబ్బతీయాలని ఒక పథకం ప్రకారం జరుగుతున్నటువంటి చర్యగా దీని భావిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు ఉన్నటువంటి అనుమానాల్ని, అభద్రతాభావాన్ని తొలగించకపోతే పరిణామం తీవ్రంగా ఉంటుంది. ఇది ఒక పార్టీ తరపున కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతిన్న నేపథ్యంలో సేకరిస్తున్న సంతకాల సేకరణ. ఇక మరోసారి హిందూ దేవాలయాల పవిత్రత తీసే ప్రయత్నం చేసినా, హిందూ దేవాలయాల జోలికి వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన ను ఎదుర్కోవాల్సి ఉంటుంది అని హెచ్చరిస్తున్నాము.

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి ఆశీస్సులతో
శ్రీ కందాళ వేంకట సత్యశ్యామ్ శ్రీమతి అరుణ గాయత్రి
దంపతుల సంకల్పిత కోటి హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో భాగంగా
హనుమాన్ భక్తుల బృందములచే అఖండ హనుమాన్ చాలీసా పారాయణం
శంకరమఠం నందు నిర్వహింపబడును. కావున ఆసక్తిగల హనుమాన్
భక్తశిఖామణులు ఈ అవకాశమును వినియోగించుకొని అఖండ హనుమాన్
చాలీసా పారాయణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నవారు
శంకరమఠం కార్యనిర్వాహక వర్గం
జయ జయ శంకర : హరహర శంకర
పాల్గొనబోవువారు ముందుగా తమ పేర్లను వాట్సాప్ ద్వారా శ్రీమతి అరుణ గాయత్రి గారి
నెంబరు (9160885953) కు పంపి నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది.

వాయుకాలుష్యాన్ని నియంత్రించాలి

విజయనగరం: విజయనగరం పట్టణంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని, వివిధ ప్రభుత్వ శాఖలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధ్యర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్ఎసిపి) అమలుపై తన ఛాంబర్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు మున్సిపల్, రవాణా, పోలీస్, ఉద్యాన తదితర శాఖలు తీసుకున్న చర్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ పనులు, రోడ్ల నిర్మాణం తదితర సమయాల్లో వెదజల్లుతున్నదుమ్ము, ధూళిని నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రహదారులను ఖాళీ లేకుండా పుట్‌పాత్ చివరవరకు ఎండ్ టు ఎండ్ నిర్మించాలని, డివైడర్లపై మొక్కలను నాటాలని మున్సిపల్, ఆర్ అండ్‌బి అధికారులను ఆదేశించారు. గ్రీన్ వాహనాలు, విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ప్రభుత్వ పరంగా కూడా వివిధ పథకాల క్రింద విద్యుత్ వాహనాలనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. ఇ-వాహనాలకు ఫైనాన్స్ సౌకర్యాన్ని విస్తృతం చేయాలన్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను తుక్కుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల కాలుష్య తనిఖీలను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా కాలుష్యాన్ని అరికట్టవచ్చునని, దానికి అవసరమైన ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. వ్యక్తిగత వాహనాలకు బదులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును వినియోగించడం ద్వారా కొంతవరకు వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని కలెక్టర్ సూచించారు.

జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇఇ బిబి సరిత మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని ముందుగా వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐదేళ్లపాటు అమలు జరిగిలా, 2019లో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యిందని, దేశ వ్యాప్తంగా మొత్తం 131 పట్టణాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం పట్టణంతోపాటు మొత్తం 13 పట్టణాలను ఎంపిక చేశారని చెప్పారు. పట్టణంలో ప్రధానంగా కలెక్టరేట్ జంక్షన్, మయూరి జంక్షన్, బాలాజి జంక్షన్, కొత్తపేట జంక్షన్, ఎపిజెసి భవనం, గంటస్థంభం ప్రాంతాల్లో హాట్‌స్పాట్‌లను ఏర్పాటు చేసి, కాలుష్య నియంత్రణకు చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద విడుదలైన నిధులు, వివిధ శాఖల ద్వారా తీసుకున్న చర్యలను వివరించారు.

సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, డిప్యుటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జిఆర్ రవీంద్రనాథ్, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ పాపారావు, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, వ్యవసాయ శాఖాధికారి వి.టి.రామారావు, మున్సిపల్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్ఐలోవరాజు, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఏఇ బీబా లహరి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నుంచి ఆనందపురం వెళుతున్న ఆరు లైన్ల జాతీయ రహదారిలో పెందుర్తి ప్రాంతం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటాక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యానాంకు చెందిన నదుగురు యువకులు అతిగా మద్యం సేవిస్తూ మితిమీరిన వేగంతో కారు డ్రైవ్ చేస్తూ ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ సంఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి మృతి చెందగా అందులో ఉన్న మరో నలుగురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే పెందుర్తి పోలీసులు హుటాహుటి నా అక్కడికి చేరుకొని క్షతగాత్రులను వెంటనే కేజిహెచ్ కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. యానాం ప్రాంతానికి చెందిన రేవు పవన్ కుమార్(27), గేడ్డం సురేష్(18), యు. రాజ్ కుమార్(28), దొమ్మేటి సూర్య భగవాన్(27), వేలంగి సాయి కృష్ణ(28) ఐదుగురు యువకులు సోమవారం మధ్యాహ్నం స్విఫ్ట్ డిజైర్ కార్ లో విశాఖపట్నం కు బయలుదేరారు. మార్గమధ్యలో ఎక్కడికక్కడ ఆగుతూ మద్యం సేవిస్తూ వస్తున్నారు. అరకు వెళ్లాం అనుకుని బయలుదేరిన వీళ్లు అనకాపల్లిలో బీర్లు కొనుక్కొని అనకాపల్లి నుంచి ఆనందపురం వచ్చే ఆరు లైన్ల రహదారిలో ప్రయాణించారు. అదే రోడ్డు నెమ్మదిగా వెళ్తున్న ఓ లారీని మితిమీరిన వేగంతో వెటకూ వెనకనుంచి బలంగా ఢీకొట్టారు. దీంతో కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జయింది. కారు డ్రైవింగ్ చేస్తున్న దొమ్మేటి సూర్య భగవాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురు తీవ్ర గాయాల పాలై తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ సంఘటన గురించి పోలీసులకు సమాచారం అందగానే ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ తన బృందంతో కలిసి అక్కడికి వెళ్లారు. క్షతగాత్రులను హుటాహుటిన కేజిహెచ్ తరలించారు. ఈ నలుగురు పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు లు చెప్పారు. కారులో మద్యం బాటిళ్లు ఉన్నాయని, ఆగేసిన బీరు బాటిళ్లు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మద్యం మత్తులో కృతి మించి వాహనాన్ని డ్రైవింగ్ చేయడం వలనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమిక సమాచారం. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పంచాంగం

బుధవారం 30-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : శు. చతుర్దశి ఉ. 10.25
నక్షత్రం : ధనిష్ట రా. 10.00
వర్జ్యం : ఉ. 04.42 ల 05.59

ఈవిఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చినగదిలిలో ఉన్న ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున మంగళవారం తనిఖీ చేసారు. ఈవిఎం గోదాము తనిఖీలో భాగంగా ఈవిఎం లు భద్రపరచిన గోదామును, గార్డ్ రిజిష్టర్ ను, సిసి టీవీ పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రత చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవో భాస్కర్ రెడ్డి, ఎలక్షన్ సిబ్బంది , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా జాతర పోస్టర్లు విజయవాడ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యవర్గం వైస్ చైర్మన్ కేపం నాయుడు, సత్యదేవ్ హాస్పిటల్స్ సీఈవో బొడ్డేడ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.

కోడికత్తితో దాడి కేసు..

జగన్ కోర్టుకు రావాలని డిమాండ్ చేస్తూ దళితి సింహాల నిరసన!

విశాఖపట్నం ఎయిర్ పోర్టులో అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సీఎం జగన్ పై కోడికత్తితో దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణను విజయవాడ నుంచి విశాఖ ఎన్ఐఏ కోర్టుకు బదిలీ చేశారు. నేటి నుంచి విశాఖలో విచారణ జరగనుంది. మరోవైపు, జగన్ పై దాడికి పాల్పడిన శ్రీనివాస్ ను కోర్టు విచారణకు పోలీసులు క్రమం తప్పకుండా తీసుకొస్తున్నారు. అయితే, జగన్ మాత్రం కోర్టు విచారణకు హాజరు కావడం లేదు. ఈ నేపథ్యంలో, జగన్ కోర్టుకు రావాలంటూ దళిత సంఘాల ఐక్య వేదిక విశాఖలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. జీపీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఈ ఉదయం 11 గంటల నుంచి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇంకోవైపు, ఉదయం 10 గంటలకు ఎన్ఐఏ కోర్టులో కోడికత్తి కేసు విచారణ ప్రారంభమయింది.

రాఖీ పండగ విశిష్టత

రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్ళ లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖి.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞపవిత్రాన్ని ధరించి పాతది తీసివేస్తారు .

రక్షాబంధన్ ఎలా ప్రారంభమైందంటే

పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరుల ను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక అధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంటుంది. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

శ్రీ మహావిష్ణువు - బలిచక్రవర్తి

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. (ప్రాచీన గాథ " యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల" భావం- ఓ రక్షాబంధమా! మహాబలవంతుడూ, రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను.)

అలెగ్జాండర్ భార్య ...పురుషోత్తముడి కథ

చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య 'రోక్సానా' తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్తాన్)కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహానంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆశించాడు. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంభి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు.అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన భర్త అయిన అలెగ్జాండర్‌ను చంపవద్దని రోక్సానా పురుషోత్తముడిని కోరుతుంది. దీంతో పురుషోత్తముడు యుద్ధం గెలిచినా అలెగ్జాండర్‌ను చంపకుండా విడిచిపెడతాడు.

హయగ్రీవావతారం

శ్రీ మహావిష్ణువు విజయగాథా పరంపరలలో హయగ్రీవావతారంలో జరిగిన విజయం కూడా విశేషం చెబుతారు. పూర్వం ఓసారి హయగ్రీవుడు అనే ఓ రాక్షసుడు దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు. ఆ తపస్సుకు మెచ్చిన దేవి వరం కోరుకొమ్మన్నప్పుడు తనకు మరణం లేకుండా చూడమన్నాడు. అయితే అది అమెం సాధ్యపడదని చెప్పినప్పుడు హయగ్రీవం (గుర్రపు తల) ఉన్నవాడి చేతిలో మాత్రమే తనకు మరణం వచ్చేలా అనుగ్రహించమన్నాడు. ఆమె ఆ రాక్షసుడిని అనుగ్రహించి అంతర్ధానమైంది. ఆ వరంతో ఆ రాక్షసుడు దేవతలను ముప్పతిప్పలు పెడుతుండేవాడు. విష్ణుమూర్తి ఆ రాక్షసుడిని యుద్ధంలో నిరంతరం ఎదిరిస్తున్నా ఫలితం లేకపోయింది. చివరకు శివుడు ఓ ఉపాయాన్ని పన్నాడు. శ్రీ మహావిష్ణువు ధనుస్సుకు బాణాన్ని సంధించి ఉంచి విపరీతమైన అలసట కలిగి అగ్రభాగాన వాలి నిద్రపోయాడు. ఆయనను నిద్రలేపటానికి దేవతలెవరికీ ధైర్యం చాలలేదు. అయితే ఆ దేవతలంతా ఓ ఆలోచనకు వచ్చి వమ్రి అనే ఓ కీటకాన్ని పంపి ధనుస్సుకున్న అల్లెతాడును కొరకమని చెప్పారు. అలా చేస్తే తాడు వదులై విల్లు కదలి విష్ణువుకు మెలకువ వస్తుందన్నది వారి ఆలోచన. అయితే ఆ పురుగు తాడును కొరకగానే దేవతలు ఊహించని విధంగా వింటికి ఉన్న బాణం విష్ణువు మెడకు తగిలి ఆ దెబ్బకు విష్ణువు తల ఎటో ఎగిరి వెళ్ళింది. దేవతలు అంతటా వెదికారు కానీ ఆ తల కనిపించలేదు. బ్రహ్మదేవుడు వెంటనే దేవిని గురించి తపస్సు చేశాడు. అప్పుడామె ప్రత్యక్షమై ఒక గుర్రపు తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్పింది. దేవతలు అలాగే చేశారు. ఆ హయగ్రీవం అతికిన విష్ణుమూర్తిలో మళ్ళీ జీవం వచ్చి లేచాడు. ఆ లేచిన రోజే శ్రావణ పూర్ణిమ. ఆ తర్వాత హయగ్రీవుడుగా మారిన విష్ణుమూర్తి రాక్షసుడిని సులభంగా జయించాడు. దేవీ శక్తి మహిమను, శ్రీ మహావిష్ణు తత్వాన్ని ఈ కథ తెలియచెప్పింది. అందుకే శ్రావణ పూర్ణిమ నాడు హయగ్రీవ జయంతి కూడా జరపడం కనిపిస్తుంది.

రాఖీ కట్టే విధానం

రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్లారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెట్టవచ్చు.కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం అనవాయితి.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బధ్నామి రక్ష మాచల మాచల" అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదిస్తూ అక్షింతలు వేయాలి.రాఖీ కట్టిన తర్వాత సోదరి హారతి ఇస్తారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఎయిర్‌పోర్టు ముంపు సమస్యపై కలెక్టర్ సమీక్ష

అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొండగెడ్డ వాగు డి-సిల్టేషన్ చేయడం ద్వారా కొంత వరకు సమస్య పరిష్కారం జరుగుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ప్రతిపాదించిన కొండగెడ్డ డి-సిల్టేషన్ పనులను ఎయిర్ పోర్ట్, బివిఎస్ డేగా, జివిఎంసి, పోర్ట్ ట్రస్ట్ ఈ నాలుగు సంస్థలు భాగస్వామ్యంతో చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జాతీయ రహదారి పనులు విస్తరణలో భాగంగా చేపడుతున్న పనులు వలన ఎయిర్ పోర్ట్ పరిసరాల్లో ఉన్న కాలువలకు నీటి అడ్డంకులు లేకుండా పనులు నిర్వహించాలని జాతీయ రహదారి శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎయిర్ పోర్ట్, బివిఎస్ డేగా, జివిఎంసి, పోర్ట్ ట్రస్ట్, ఇరిగేషన్ ,నేషనల్ హైవే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జమ్మూ కశ్మీర్‌కు కేంద్రపాలిత హోదా కొనాల్సే ....

యూనియన్ టెరిటరీ హోదా మరి కొంతకాల వరకు కొనసాగే అవకాశం ఉందని తుషార్ మెహతా అన్నారు. అయితే జమ్మూకశ్మీర్ యూటీ హోదాకు సంబంధించినటువంటి పూర్తి వివరణను ఆగస్టు 31న ధర్మాసనానికి తెలియజేస్తామని పేర్కొన్నారు. అయితే సొలిసిటర్ జనరల్ అభ్యర్థనను విన్నటువంటి సుప్రీంకోర్టు ధర్మాసనం.. జాతీయ భద్రత అంశం పరంగా రాష్ట్ర పునర్వవస్థీకరణను అంగీకరిస్తున్నా కూడా ప్రజాస్వామ్యం వాలా ముఖ్యమని పేర్కొంది.

ఇప్పుడు సరైన కాలపరిమితిలో భాగంగా ప్రస్తుత పరిస్థితికి ముగింపు చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపింది. అయితే ఎప్పటిలోగా వాస్తవికమైన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తారో మాకు చెప్పాల్సిన అవసరం ఉందని.. సుప్రీంకోర్టు చెప్పింది. అలాగే కేంద్ర ప్రభుత్వం స్పందనను కూడా తెలియజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాతో సహా అటర్నీ జనరల్ ఆర్ వెంకటరమణలకు సుప్రీం ధర్మాసనం సూచనలు చేసింది. ఇదిలా ఉండగా 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనివల్ల జమ్మూకశ్మీర్ తనకు అప్పటివరకు ఉన్న స్వయంప్రతిపత్తి హోదాని కోల్పోయింది. ఆ తర్వాత కేంద్రం జమ్మూకశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసింది. అయితే ఇప్పుడు మళ్లీ జమ్మూకశ్మీర్‌కు ఈ కేంద్ర పాలిత ప్రాంతం హోదా శాశ్వతం కాదు అని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది.

బావిలో పడిన ఆవును కాపాడిన గిరిజనులు

మూగజీవాన్ని రక్షించడం స్థానికులు. మూడు గంటల పాటు శ్రమించి ఆవు దూడను బయటకు తీశారు. పెదబయలు మండలం గోమంగిలో ఈ ఘటన జరిగింది.

పెదబయలు మండలం గోమంగి సరియపల్లి కాలనీ 30 అడుగులబావి లో ఓ ఆవు దూడ పడిపోయింది. బయటకు రాలేక ఎలవిల్లాడిపోయింది. గాయాలు, ఆకలి తో నిరసించి పోయింది. రెండు రోజుల పాటు అందులోనే ఉండిపోయింది. ఆ బావిలో నీరు లేకపోవడంతో తీసే వారి సహాయం కోసం ఎదురుచూసింది ఆ దూడ. దాని పరిస్థితి మరింత దీనంగా మారింది. ఆవు దూడ బావిలో పడిపోయింది అన్న విషయాన్ని గుర్తించిన స్థానికులు.. మూడు గంటల పాటు శ్రమించి బయటకు తీశారు. మూగజీవిని రక్షించడానికి శ్రమించిన యువకులు ప్రసాద్ పండ్, కూడ ప్రసాద్, కూడ సిసింద్రి, కూడ కొండబాబు, కుంబిడి వెంకటరమణ, ప్రభాకర్ కుంబిడి జయరాజ్ లను అభినందించారు గ్రామస్థులు . దూడకు సపర్యలు చేశారు.

ఇస్రో ఛైర్మన్‌కు శ్రీశ్రీ రవిశంకర్ ఆశీర్వాదం

ప్రయోగించబోతోంది. ఆదిత్యునిపైకి ప్రయోగాలకు పూనుకున్న నేపథ్యంలో- ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు పండిత్ శ్రీశ్రీ రవిశంకర్ స్పందించారు. చంద్రయాన్ 3 తరహాలోనే ఈ ప్రయోగం కూడా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. అత్యంత క్లిష్టతరమైన చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయడం గొప్ప విషయమని అన్నారు.

వాషింగ్టన్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ సాంస్కృతిక వేడుకల సందర్భంగా రవిశంకర్ ఎలేకరులతో మాట్లాడారు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావడం భారతకు మాత్రమే కాదని, మానవాళి మొత్తానికే గర్వకారణమని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్ట్‌లో మహిళల పాత్రను ఏ మాత్రం విస్మరించలేమని, మహిళా శక్తికి ఇది నిదర్శనంగా నిలిచిందని చెప్పారు.

చంద్రయాన్ 3 ల్యాండింగ్‌కు ఒక్కరోజు ముందు తాను ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్‌తో మాట్లాడినని అన్నారు రవిశంకర్. అన్నీ అనుకున్నట్లుగా జరుగుతాయని, దేశ ప్రజల ప్రార్థనలన్నీ ఇస్రో వెంటే ఉంటాయని ఆయనకు చెబుతూనానని పేర్కొన్నారు. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాలను నిర్మించడానికి అయ్యే బడ్జెట్ కంటే తక్కువ ఖర్చుకే ఇస్రో.. చంద్రయాన్ ప్రాజెక్టును చేపట్టిందని గుర్తు చేశారు.

పుట్టినరోజు వేడుకలకు, పార్టీ కార్యకర్తలకు దూరంగా పవన్

చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

పవన్ పుట్టిన రోజు నాడు చేసే కార్యక్రమాలు

పవన్ కళ్యాణ్ పుట్టినరోజైన సెప్టెంబర్ రెండో తేదీన పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ నేత నాదెండ్ల మనోహర్ కేడర్ కు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ముఖ్య నాయకులంతా దెల కాన్వరెన్స్ నిర్వ హించిన మనోహర్.. సేవా కార్యక్రమాల వివరాలను అందించారు.ముఖ్యంగా ఐదు రకాల సేవా కార్యక్రమాల ద్వారా పేదవారికి ఉపయోగపడాలన్నారు. సెప్టెంబర్ రెండో తేదీ శనివారం నాడు మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మెగా రక్తదానశిబిరం నిర్వహించనున్నారు. పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్త దాన శిబిరంలో పాల్గొనాలని మనోహర్ సూచించారు. నాదెండ్ల మనోహర్ కూడా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులంతా రక్తదాన శిబిరాలు నిర్వ హించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు అంశాలతో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త,పీరమహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఇక భవన నిర్మాణ కార్మికులతో సహపంక్తి భోజనాలు నిర్వహించి వారికి కొత్త బట్టలు పంపిణీ చేయాలని సూచించారు.రెల్లి కాలనీలు సందర్శించి వారితో పాటు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం, వారికి బట్టల పంపిణీతో పాటు భోజనాలు కూడా ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.ఇక వెల్ఫేర్ హాస్టల్స్ ను సందర్శించి విద్యార్థులకు పుస్తకాలతో పాటు ఇతర స్టేషనరీ సామగ్రి అందించాలని నాదెండ్ల మనోహర్ సూచించారు.ఇక ఐదో అంశంగా దివ్యాంగులకు సహాయం చేసే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పవన్ పుట్టినరోజు సేవా కార్యక్రమాలతో డిజిటల్ క్యాంపెయిన్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నాడు ఆయన మనసుకు నచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నేతలకు నాదెండ్ల మనోహర్ సూచించారు.పెద్ద ఎత్తున సామా జిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పదిమంది దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే రక్తదాన శిబిరాలు,బట్టల పంపిణీ,అన్నదానం వంటి కార్యక్రమా లను ఫొటోలను తీసి పెద్ద ఎత్తున క్యాంపెయిన్ నిర్వహిం చాలని నిర్ణయించారు.ఈ ఫొటోలతో డిజిటల్ క్యాంపెయిన్ ద్వారా జనసేన వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాలా ముందుకెళ్తున్నట్లు జనసేన పీఏసీ వైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 30-08-2023

విధం మారిన వైద్యం

వైద్యో నారాయణో హరి:" లిఅది నిన్నటి తరానికి వర్తిస్తుంది.

కానీ ఇప్పుడు తత్త్వరుద్ధం.

హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యే ముందు పది సార్లు ఆలోచించండి.

మిత్రులారా, అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆశిస్తూ ఆరోగ్య సమస్యలు వస్తె హాస్పిటల్ లో అడ్మిట్ కావద్దు.

ఔట్ పేషెంట్ గా బయట క్లినిక్స్ లో ఇద్దరు, ముగ్గురు డాక్టర్స్ ఒపినియన్ తీసుకోండి. తప్పులేదు. అంతే గానీ ఎట్టిపరిస్థితుల్లో తొందర పడి, వైద్యులు పెట్టె భయాలకు లొంగి ICU, IPగా జాయిన్ కావద్దు.

చాలా మంది కమర్షియల్ అయిపోయారు. హాస్పిటల్స్ లో జరిగే విషయాలు చాలా భయంకరంగా ఉంటాయి. పైన ఉన్నంత అందమైనది కాదు.

మేనేజ్మెంట్ పెట్టె టార్గెట్స్ రీచ్ కావడానికి నానా అబద్ధాలు అడాల్సి వస్తుంది అందులో పని చేసే డాక్టర్స్.

డాక్టర్స్ అంటే మనందరికీ దేవుళ్ళు అనే అభిప్రాయం ఉంటుంది.అది డెబ్బై శాతం అబద్ధం. ముప్పై శాతమే నిజం.

ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం చనిపోవడానికి ప్రధాన కారణం హాస్పిటల్లో రెండు నెలలు ఐసీయూలో ఉండటమే.

ఆయన తనకు వచ్చిన కరోనా ఇంట్లో వారికి ఎక్కడ వస్తుందో అని ముందు జాగ్రత్త గా టైం పాస్ కు ఎంజిఎం హాస్పిటల్ లోకి పోయాడు. అదేదో హోటల్ అనుకున్నాడు. అటు నుండి అటే అనే తెలుసుకోలేక పోయాడు. రెండు కోట్లు బిల్లు వసూలు చేశారు. శవాన్ని ఇచ్చారు.

దాసరి నారాయణ రావు, జయలలిత.. ఇలా చాలా మంది చావుకు రోగం కారణం కాదు. నెలల తరబడి ఓకే మంచం మీద పడుకోబెట్టి,టీవీ పెట్టీ, ఏసీ పెట్టీ, భయంకరమైన ఆంటీ బయోటిక్స్ ఇచ్చి, అది చేసి ఇదీ చేసి శరీరాన్ని సర్వ నాశనం చేస్తారు.

తమను బాగా చూసుకుంటారని, ఏమీ కాదని, ఇంత పెద్ద హాస్పిటల్, ఇంత చక్కటి వైద్యులు ఉన్నారు కదా అని అనుకుంటారు పేరు,డబ్బు ఉన్నవారు. వైద్యమును చాలా మిస్టరీ గా చేశారు అందరూ కలిసి. ఎంత డబ్బు పెడితే అంత బాగా అయిపోతామని జనాలకు నమ్మకం. అది తప్పు.

అసలు అన్నీ రోజులు హాస్పిటల్ మంచానికే అంటుకొని పోయి కదలక మెదలక బాడీ ఊంటే ఏమవుతుంది?

ఉన్న రోగం చిన్నది. రోజుల తరబడి ఉండడం వల్ల కొత్త రోగాలు పుట్టుకొచ్చి బాడీ పూర్తిగా క్షీణించి పోదా?

అదే జరిగింది మహానుభావుడు మన ఎస్పీ బాలు విషయంలో. ఇంకో పది ఏండ్లు బ్రతికే అవకాశం ఉన్న మనిషి ఆయన.

అందుకే మిత్రులారా హాస్పిటల్... అది ఎలాంటి దైనా ఔట్ పేషెంట్ గా సేవలు పొందండి. సెకండ్ opinion తీసుకోండి. ఊరికే జొరబడ వద్దు.

అత్యంత మోసపూరిత వ్యవస్థ వైద్య. కారణం ఫ్యామిలీ డాక్టర్స్ పద్ధతి పోయింది. ప్రతీ దానికీ కార్పొరేట్ హాస్పిటల్ లోకి పోవడం కరెక్టు కాదు.

కనీసం మీరైనా ఈ విషయాలను మనస్సులో పెట్టుకోండి. ఇంట్లో ఉంటే వంద ఏండ్లు బ్రతుకుతారు. హాస్పిటల్ కు పోతే అంతే.

పలు రైళ్ల రద్దు, మళ్లింపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వివిధ ప్రాంతాలలో ట్రాక్‌లపై రక్షణ సంబంధిత పనులు జరుగుతున్న కారణంగా కొన్ని రైళ్లను రద్దు చేసినట్లు మరికొన్నింటిని దారిమళ్లించినట్లు తూర్పుకోస్తా రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.

విశాఖపట్నం-కాకినాడ మరియు విశాఖపట్నం-రాజమండ్రి నడిచే పాసింజర్ రైళ్లను, ఉదయ్ డబుల్ డెక్కర్ రైలు, సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లను, మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లను సెప్టెంబరు 4వ తేదీ వరకు రద్దు చేశారు. బొకారో ఎక్స్‌ప్రెస్ దారిమళ్లిన కారణంగా తాడేపల్లి గూడెం, ఏలూరులలో సెప్టెంబరు 9వ తేదీ వరకు నిలపరు. అలాగే టాటానగర్-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ సెప్టెంబరు 8, 15 తేదీల్లో దారిమళ్లించారు. అలాగే హటియా బెంగుళూరు, బెంగుళూరు హటియా రైలు కూడా సెప్టెంబరు 2,9 తేదీల్లో దారిమళ్లిస్తారు.

తిరుపతి-విశాఖపట్నం మధ్య నడిచే డబుల్ ఎక్స్‌ప్రెస్ 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు తిరుపతి-సామర్లకోట నడుమ మాత్రమే ప్రయాణిస్తుంది. అలాగే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 31 నుండి సెప్టెంబరు 4వ తేదీ వరకు విజయవాడ-అనకాపల్లి మధ్య మాత్రమే నడుస్తుంది.

పటిష్ట బద్ధతా వ్యవస్థలు దేశ ఆర్థిక పురోగతికి దోహదపడతాయి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పటిష్టమైన భద్రత వ్యవస్థను కలిగి ఉన్నపుడే దేశ ఆర్థిక పురోగతి సాధ్యపడుతుందని సెంట్రల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ జనరల్ ఆఫీసర్, లెఫ్టినెంట్ జనరల్ ఎస్.ఎస్ రాజ సుబ్రమణి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల వైఎస్ మూర్తి ఆడిటోరియంలో మంగళవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 'అమృత్ విజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ' అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని అందించారు. ముందుగా ఏయూ పరిపాలనా భవనానికి విచ్చేసిన ఎన్.ఎస్ రాజ సుబ్రమణి ఏయూ ఎన్‌సీసీ విద్యార్థులు, రక్షణ రంగా ఉద్యోగుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సాదరంగా రాజ సుబ్రమణిని ఏయూకు స్వాగతించారు. అనంతరం వీసీ కార్యాలయంలో కొద్దిసేపు ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ అధికారులు, ప్రిన్సిపాల్స్‌ను వీసీ స్వయంగా రాజ సుబ్రమణికి పరిచయం చేసారు. ఏయూ క్యాంపస్ కళాశాలల విశిష్టతలు వివరించారు. అనంతరం వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో రాజ సుబ్రమణి మాట్లాడుతూ ఆయుధ తయారీ, ఎగుమతులు చేసే దిశగా భారత్ పురోగతి సాధిస్తాందన్నారు. దేశియంగా తయారీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ మేక్ ఇన్ ఇండియాలో భాగమవుతున్న విధానం వివరించారు.

అంతరిక్ష రంగంలో భారత్ సాధిస్తున్న ప్రగతి దేశానికే గర్వకారణమన్నారు. అంతరిక్షంలో ఆధిపత్యం చూపే దేశం రక్షణ రంగంలో పట్టు సాధిస్తుందన్నారు. భారత త్రివిధ దళాలు సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అత్యంత బలమైన రక్షణ వ్యవస్థగా రూపుదిద్దుకుంటోందన్నారు.

దేశ ప్రధాని భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు అయ్యేనాటికి దేశం స్వయం సంవృద్ధి సాధించే దిశగా ఒక ప్రణాళికను కలిగి ఉండాలని ఎర్రకోట సాక్షిగా దేశానికి పిలుపునిచ్చారన్నారు. దేశం బలమైన ఉత్పాదక వ్యవస్థను కలిగి ఉండాలని సూచించారు.దీనిలో భాగంగా దేశ రక్షణ రంగం దేశియంగా తయారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని 2047 నాటికి 2.5 లక్షల కోట్ల ఎగుమతులు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. భారతీయ ఆర్మీ దేశ రక్షణతో పాటు విద్య, రహదారుల నిర్మాణం, సుదూర ప్రాంతాలను అనుసంధానం చేయడం వంటి కార్యక్రమాలలో భాగమవుతున్న విధానం వివరించారు. దేశ సరిహద్దులో ఉండే గ్రామాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వలసలు లేకుండా చూడటం, ఇతర దేశాలతో సంయుక్త విన్యాసాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, దేశ అంతర్గత భద్రతకు సైతం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. అత్యంత ప్రాముఖ్యత కలిగి 10 టెక్నాలజీలలో దేశ రక్షణ రంగాలు సామర్థ్యాలను పెంపొందించుకోవడం భారత దేశం మేజర్ పవర్‌గా రూపాంతరం చెందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2047 నాటికి అత్యంత ప్రభావవంతమైన మూడు దేశాలలో ఒకటిగా భారత్ నిలవాలన్నారు. ప్రజలు జీవించడానికి అత్యంత ఆసక్తి చూపే తొలి 10 దేశాలలో ఒకటిగా భారత్ నిలుస్తుందన్నారు. దేశానికి పెద్ద వనరుగా నిలుస్తున్న యువతను దేశానికి ఉపయుక్తంగా నిలుపుకోవడం ఎంతో అవసరమన్నారు. బలమైన ఉత్పత్తి వ్యవస్థను పెంపొందించుకుంటూ, విదేశీ పెట్టుబడులు భారీగా పెరగాలన్నారు. దేశం ఆర్థికంగా బలోపేతంగా, సుస్థిరంగా ఉండాలన్నారు. దేశ రక్షణ రంగాలకు కేటాయించే బడ్జెట్ దేశ ఆర్థిక పురోగతిని ఉపకరిస్తుందన్నారు. 2047 నాటికి రక్షణ రంగంలో 75 శాతం దేశియంగా ఉత్పత్తి జరుగుతుందన్నారు. టెక్నాలజీ లీడర్‌గా ప్రతీ దేశం అగ్రగామిగా నిలవాలని భావిస్తాందన్నారు. 2047 నాటికి భారత దేశ సరిహద్దులు అన్నీ ఆధునీకరించడం, సమగ్ర భద్రతా విధానాన్ని రూపొందించడం జరుగుతోందన్నారు. భవిష్యత్ కోసం పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ దిశగా భారత ఆర్మీ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

అనంతరం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియం అవరణలో మొక్కలను నాటారు. ఏయూ స్పార్టన్ , ఇంక్యుబేషన్ రంగంలో యువతను ప్రోత్సహిస్తున్న విధానం తెలుసుకుని స్వయంగా ఆ హబ్‌ను సందర్శించారు. స్వయంగా ఆ హబ్ పనితీరు. ప్రగతిని పరిశీలించారు. త్వరలో ఆ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రోస్ కాంపిటీషన్‌కు రావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. వెంటనే రాజ సుబ్రమణ్యం స్పందిస్తూ తాను స్వయంగా ఈ కార్యక్రమంలో భాగం అవుతానని చెప్పారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎయిర్ వార్‌ఫేర్(సికింద్రాబాద్) సీనియర్ అధికారులు డిఫెన్స్ స్టడీస్‌లో పీజీ కోర్సులో ప్రవేశం పొందారన్నారు. ఐఎన్ఎస్ విశ్వకర్మ, ఐఎన్ఎస్ తుసీర్(ముంబాయి), దిండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలు ఏయూ గుర్తింపును కలిగి ఉన్నాయన్నారు. స్కూల్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ సైనికోద్యోగులకు ఫ్రీ రిలీజ్ కోర్సులను అందిస్తూ ఇప్పటికే 3 వేలకుపైగా రక్షణ రంగాల ఉద్యోగులకు విజయవంతంగా కోర్సులను అందించిందన్నారు. రక్షణ రంగాలకు చెందిన 38 మంది ఉన్నతాధికారులు ఏయూ టిడిఆర్ హబ్ నుంచి పిహెచ్‌డిలు చేయడం జరుగుతోందన్నారు. నూతన విద్యవిధానంలో భాగంగా ఏయూలో గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి, ప్రగతిని వివరించారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, టి.శోభ్రి, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, వై.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఏయూ విద్యార్థులు, ఆచార్యులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ పి.చంద్రశేఖర్ ధ్యాన్చంద్ చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడా గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రస్తుత క్రీడారంగంలో ఉన్నత శిఖరాల అధిరోహించిన జావలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జీవిత విషయాలు గురించి తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ క్రీడలో ఆరోగ్య ప్రాముఖ్యత కోసం విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం సీనియర్ అధ్యాపకులు జగ్గారావు యలమంచిలి హాకీ చరిత్ర గురించి తెలియజేశారు. ఫిజికల్ డైరెక్టర్ పాల్ రెడ్డి ధ్యాన్చంద్ జీవిత విషయాలు, సిపాయి నుంచి హాకీ లో ఆయన పొందిన అవార్డులు క్రీడా విషయాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయం లో ఘనంగా గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు, బహుభాషా కోవిదుడు, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, "హేతువాది అయిన గిడుగు వెంకట రామమూర్తి గారి జయంతి సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్) పి.సత్యనారాయణరావు అధ్యక్షతన జిల్లా పోలీసు కార్యాలయంలో అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.తెలుగు భాష కఠినమైన గ్రాంథిక రూపంలో ఉండేదని, అర్థం చేసుకోవడం చాలా కష్టంగా ఉండేదని, అప్పట్లో ఉపాధ్యాయుడిగా ఉన్న తెలుగు భాషా వేత్త గిడుగు రామ్మూర్తి ఉద్యమం వల్ల ఏ కొద్దిమంది కో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందని, పండితులకే పరిమితమైన సాహిత్యసృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ఏలైందని, గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29 న "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నామని అదనపు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సైలు వెంకన్న, శ్రీనివాస్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ నియమ నిబంధలతోనే షాప్ లను కేటాయింపు జరగాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి మున్సిపాలిటీలో గల జామియా మసీదు ఆధ్వర్యంలో కొనసాగుతున్న షాపులను వక్ఫ్ బోర్డ్ అదేశాలతో కేటాయించాలని మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యాత్ కమిటి సభ్యులు ఎస్ కె.వల్లీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జామియా మసీదుకు సంబంధించిన షాపులలో ఒక షాపు భాఖీ అవ్వడంతో ఈ మధ్యనే తనకు కేటాయించాలని ప్రస్తుతం కమిటీ వారిని సంప్రదించగా కమిటి వారు షాపు కేటాయించే అధికారం తమకు లేదని వక్ఫ్ బోర్డ్ కి లెటర్ పెట్టుకోవాలనడంతో వక్ఫ్ బోర్డ్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాని ఈ ప్రక్రియ జరుగుతూ ఉండగానే మంగళవారం ఉదయానికి ఆ ఖాళీగా ఉన్న షాప్ కు కొత్తగా దుకాణ బోర్డ్ ను ఏర్పాటు చేశారని ఈ బోర్డ్ ను ఎవరు ఏర్పాటు చేసారని సదరు కమిటి సభ్యులని అడగగా తమకు కూడా తెలియదని చెప్పారన్నారు.ఇలాంటి ఇబ్బందులు స్థానిక ముస్లిలకు జరుగుతున్నందునే జామియా మసీదుకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి కమిటిని ఏర్పాటు చేయాలని గతంలో కూడా వక్ఫ్ బోర్డ్ ను అభ్యర్థించామన్నారు.ఈ షాపుల కేటాయింపు విషయంలో వక్ఫ్ బోర్డ్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పర్మిషన్ లేకుండా బోర్డ్ ఏర్పాటు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవడంతో పాటుగా వక్ఫ్ బోర్డ్ వారు అధికారిక నియమ నిబంధనలను అనుసరిస్తూ షాపులను కేటాయించాలని కోరుతున్నామన్నారు. హుస్సేన్, బషీర్, నజీర్, ఇమ్రాన్ త్వసఫ్ లు పాల్గొన్నారు.

కె.ఎస్.ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి పట్టణంలో మంగళవారం నాడు కాఫీ విత్ కాపు కార్యక్రమాన్ని కాపు సంక్షేమ సేన (కె.ఎస్.ఎస్) యలమంచిలి మండల శాఖ అధ్యక్షులు కొరాగ నరేష్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కే.ఎస్.ఎస్ బలోపేతానికి కృషి చేయాలని,త్వరలో మండల కమిటీలను, గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్రంలో కాపుల రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు నగిశెట్టి గంగబాబు, కార్యదర్శి నక్కా శివశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడపా శేషగిరిరావు, ఆకుల వెంకటేష్, యాదగిరి గోవిందు, కొరాగ గణపతి, అల్లారావు అచ్యుతరావు, మారెడ్ల జోషప్ కుమార్, వజ్రపు నాగేశ్వరరావు, గోపిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని రక్షించేదెవరు?

ఓ మహాత్మా నీవు జాతిపితవు
బోసినవ్వుల బాపూవి
నిష్కల్మష హృదయం నీది
నీవే మాకు పులుగుబాట
నీ ఆశలను ఆకాంక్షలను
ప్రతిదినమూ చంపుతున్నాం
అసత్యం పలకవద్దన్నావు
అది పలికితే గాని తెల్లారదు
దొంగతనం వద్దన్నావు
చెయ్యకపోతే పొట్ట గడవదు
హింసకు పాల్పడవద్దన్నావు
అది లేనిదే మనుగడ లేదు
చెడు వినొద్దు, కనవద్దు, పలకొద్దన్నావు
నీతిపలికిన నోటితో బూతులుపలుకుతున్నాం
వెన్నెముకు లేని మంత్రుల
పరిపాలనలో వుంది దేశం
ప్రజాస్వామ్యం అంటున్నారు
గరీబీ హఠావ్ అంటున్నారు
అన్నా ఫ్రీ అంటు హామీయిస్తున్నారు
కులం, మతం అంటూ ప్రజల్ని
రెచ్చగొడ్తున్నారు
రాజకీయ చీకటి పనులు
ఓట్ల పేరుతో కోట్లు గడిస్తు
పేదబ్రతుకులతో చెలగాటాలాడుతున్నారు
మీలాంటి త్యాగధనులు దేశంకోసం
స్వేచ్ఛకోసం, ప్రజల సుఖం కోసం
లాఠీదెబ్బలు తిని, ప్రాణాలు అర్పిస్తే
ఎవరి విధులు వారు నిర్వర్తించక
స్వార్థం, రాక్షసత్వం, అధికారదాహం
హెచ్చు పెరిగిపోతుంటే
వీళ్ళని మార్చేదెవరు? ప్రజల్ని
దేశాన్ని రక్షించేదెవరు?

బి.యస్.కె. సాయిబాబా
7416511995

ఓ మంత్రీ! కళ్ళు తెరూ!...

డబ్బు! డబ్బు! ధనపిచ్చి!
ప్రతి వారికి ధనవ్యామోహం
నాదు ప్రపంచం చుట్టూ తిరిగే ధనం
నేడు ధనం చుట్టూ ప్రపంచం
ఎంత సంపాదించానంటారేగాని
ఎలా సంపాదించావని అడగనెవరూ
బ్రతకడానికి డబ్బు అవసరమే
ఉబ్బే బ్రతుకు కాకూడదుకదా!
ప్రపంచంలో బంధాలను కాలరాసి
మానవత్వం మంటగిలిసి
మాఫియాతో చేతులు కలిపి
హత్యలు, దోపిడీలు, దొంగతనాలు
బ్లాక్లైంగ్స్, స్మగ్లింగ్
దేశ రహస్యాలని సొమ్ము చేసుకుంటూ
పది మందికి పనికి వచ్చే నిధిని
నీ వాక్కుదివే దక్కించుకుని
ప్రక్క వాడిని దోచుకుని
తరతరాలకు దాచుకోవటం
అమానుషం, అత్యాశ కదా!
కంటికి నిద్ర, కడుపుకి తిండి
మనసుకి శాంతి కరవై
భయం గుప్పిట్లో బ్రతకటం
ప్రభుత్వాధికారుల పరం చేయటం
ఎందుకీ వెంపర్లాట, ఎందుకీ క్షోభ!
కళ్ళు తెరుచుకో! నిజం తెలుసుకో!
సంతృప్తి అలవరుచుకో
నిశ్చింత స్వంతం చేసుకో!

బి.యస్.కె. సాయిబాబా
7416511995

నూనెలతో పేలకు స్వస్తి

చాలా మంది తలలో పేల సమస్యతో బాధపడుతుంటారు. ముఖ్యంగా పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు ఏ టిప్స్ పాటిస్తే సమస్య దూరమవుతుందో, ఎలాంటి చిట్కాలు అనుసరించాలో తెలుసుకుందాం. తల్లో పేను చూడ్డానికి, వినడానికి చిన్న సమస్యే అయినా చాలా ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా పిల్లలు స్కూల్లోకి వెళ్ళినప్పుడు, బయట ఆడుకుంటున్నప్పుడు ఒకరి నుంచి ఒకరికి ఇవి త్వరగా వెళ్తాయి. దీంతో ఎప్పుడూ వారు చేతులు తలలోకే వెళ్తాయి.

తలలో ఉండే ఈ పేలు తలోని రక్తాన్ని పీలుస్తుంటాయి. ఇవి గుడ్లు పెట్టి పెరుగుతుంటాయి. దీంతో అవి తలలో ఉన్నంతసేపు దురదగానే ఉంటుంది. ఇవి ఎలాంటి హాని చేయకపోయినప్పటికీ ఎక్కువగా ఉండడం వల్ల దురదగా ఉంటుంది. అయితే, కొన్ని ఇంటి చిట్కాలతో సమస్యని దూరం చేసుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

పిప్పరమెంట్ ఆయిల్: ఇందులోని గొప్ప గుణాలు పేలని దూరం చేయడంలో సాయపడుతుంది. ఇందుకోసం కొద్దిగా ఆలివ్ ఆయిల్ తీసుకుని అందులో పిప్పరమెంట్ ఆయిల్ మిక్స్ చేసి తలకి రాయండి. బాగా మసాజ్ చేయండి. వెడల్పాటి దువ్వెనతో దూయాలి.

అరగంట తర్వాత తలస్నానం చేయాలి.

వెనిగర్: వెనిగర్‌లో ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొద్దిగా నూనెలో కలిపి రాయడం వల్ల ఫలితం ఉంటుంది.

ఆలివ్ ఆయిల్: ఆలివ్ ఆయిల్ కూడా పేలని దూరం చేయడంలో బాగా పనిచేస్తుంది. దీనిని రాయడం వల్ల తలలోని పేలు చాలా వరకూ దూరమవుతాయి.

మయోనైస్: మయోనైస్ పేలని చంపుతుంది. పేను వల్ల కలిగే దురదని, చికాకుని దూరం చేస్తుంది. దీనిని కుడుళ్ళకి ప్యాకల్ రాయాలి. తర్వాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. అయితే, ప్లెయిన్ మయోనైస్ తీసుకోవాలి.

కొబ్బరినూనె: కొబ్బరినూనెలో పేనులో కొద్దిగా సొంపు ఆయిల్ కలిపి రాయాలి. ఈ ఆయిల్ చాలా ఎఫెక్టివ్‌గా పేలని దూరం చేస్తుంది.

సొంపు ఆయిల్: సొంపు ఆయిల్ కూడా జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని రాయడం వల్ల తలలో ఉండే చుండ్రు, పేలు, చికాకు దూరమవుతుంది. రెగ్యులర్‌గా దీనిని అప్లై చేయడం మంచిది.

వంటసోడా.

బేకింగ్ సోడా: కూడా పేలను ఎఫెక్టివ్‌గా చంపుతుంది. బేకింగ్ సోడాలో కొద్దిగా నీరు కలిపి ప్యాక్‌లా వేయండి. అయితే, కళ్ళకి దూరంగా ఉండేలా చూసుకోండి.

దువ్వడం: అదే విధంగా చెక్క దువ్వెనల్లో 5 నుంచి 10 నిమిషాల పాటు వేడినీటిలో నానబెట్టి గట్టిగా దువ్వండి. దీని వల్ల పేలు చాలా వరకూ చనిపోతాయి.

అయితే, ఇప్పుడు చెప్పినవన్నీ కూడా మీకు సరిపోతాయో లేదో ప్యాచ్ టెస్ట్ చేసుకోండి. అదే విధంగా, తక్కువ పరిమాణంలో అప్లై చేయండి. దీంతో పాటు జుట్టుని రెగ్యులర్‌గా క్లీన్ చేయడం, తలస్నానం చేయడం, దువ్వడం వంటివి చేయాలి. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది.

టేస్టీ టేస్టీ కేరళ స్పెషల్ అవియల్ చేసేద్దామా!

మనకి సంక్రాంతి ఎలానో కేరళీయులకి ఈ ఓణమ్ పండగ అలా. పదిరోజుల పాటు సాగే ఈ పండగరోజుల్లో సాద్య పేరుతో సంప్రదాయ వంటకాలని వండివారుస్తారు. ఈ సాద్యలో అవియల్ తప్పనిసరిగా చేసుకుంటారు. టేస్టీ టేస్టీ అవియల్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.

ఈ పదార్థాలు తీసుకోండి: మునక్కాడలు : రెండు, బీన్స్ : పది, పచ్చి బఠాణీ : ఒక కప్పు, ఆకుపచ్చ క్యాప్సికం : ఒకటి, అరటి కాయ : ఒకటి, ఆలూ : రెండు, ముల్లంగి : ఒకటి, సొరకాయ : చిన్న ముక్క, గుమ్మడి కాయ : పావు ముక్క, క్యారట్ : నాలుగు, పచ్చి కొబ్బరి : ఒక కొబ్బరికాయ పూర్తిగా, పచ్చి మిరపకాయలు : ఐదు, జీలకర్ర : ఒక స్పూను, కొబ్బరి నూనె: ఆరు టీ స్పూన్లు, ఆవాలు : తాలింపుకి సరిపడా, కరివేపాకు : తాలింపుకి సరిపడా, పసుపు : చిటికెడు, ఎండు మిరపకాయలు : రెండు, ఇంగువ : చిటికెడు, పెరుగు : మూడు టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం:

మునక్కాడలు, బీన్స్, క్యాప్సికం, గుమ్మడి కాయ, క్యారట్, ఆలూ, ముల్లంగి, సొరకాయ పొడుగు ముక్కలుగా కట్ చేసుకుని ఒక పాత్రలోకి తీసుకోవాలి, వీటిలో బఠాణీలు వేసుకోవాలి. ఈ ముక్కల్లో పసుపు వేసి ఒక పాత్రలో ఉంచాలి. ఇప్పుడూ ఈ కూరగాయలలో నీళ్ళు పోసి ఉడికించుకోవాలి. ఇవి ఉడికే లోగా పచ్చి కొబ్బరి, పచ్చి మిరప కాయలు, జీలకర్ర బరకగా మిక్స్ పట్టుకోవాలి. విడివిడిగా ఉడికించుకున్న కూరగాయ ముక్కలలో ఈ మిశ్రమాన్ని కలుపుకోవాలి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ పెరుగు వేసి కలపాలి. చివరగా కొబ్బరి నూనె వేడి చేసి అందులో ఆవాలు, కరివేపాకు, ఎండు మిరపకాయలు, కొద్దిగా ఇంగువ వేసి తాలింపు వేసుకోవాలి. అంతే... నోరురించే అవియల్ రెడీ. దీనిని అన్నంతో, చపాతీలతో తింటే చాలా బాగుంటుంది.

శనగలు తింటే బరువు తగ్గుతారా? పెరుగుతారా? ఆరోగ్యానికి మంచివేనా?

నూటికి 80 శాతం మంది సమస్య అధిక బరువు. బరువు పెరగడం ఈజి కానీ తగ్గడం చాలా కష్టం. పెరిగిన బరువును తగ్గించుకునేందుకు చాలామంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. రకరకాల డైట్‌లు, వ్యాయామాలు చేస్తుంటారు. ఆహారపు అలవాట్లను మార్చుకుంటున్నారు. డైట్‌లో కొవ్వును పెంచేవాటిని పక్కనపెట్టి ప్రొటీన్, ఫైబర్ శాతాలు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకుంటున్నారు. మరి డైట్‌లో శనగలు తినొచ్చా? శనగలు బరువును తగ్గిస్తాయా? పెంచుతాయా? అనే అనుమానాలు మీకూ ఉన్నాయా? అయితే ఈ విషయాలు తెలుసుకోండి.

జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది: బరువు తగ్గాలనుకునేవారు శనగలను తినవచ్చు. వీటిని నానబెట్టి, ఉడకబెట్టి, మొలకెత్తినవి తినవచ్చు. శనగలలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువుని తగ్గించేందుకు సహకరిస్తాయి. ఫైబర్ జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. శనగలు తింటే కడుపు నిండిన భావన కలిగి త్వరగా ఆకలివేయదు.

హెల్తీ స్నాక్: (ఆరోగ్యకరమైన చిరుతిండి) : డైట్‌లో శనగలను తినని వారి కంటే తిన్నవారే త్వరగా బరువు తగ్గినట్లు కొన్ని అధ్యయనాల్లో తేలింది. అరకప్పు శనగలలో 6 గ్రాముల ఫైబర్, 7 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. అందుకే దీనిని హెల్తీ స్నాక్‌గా చెబుతారు.

నిద్రలేమి సమస్య ఉండదు: నిద్రలేమి సమస్య ఉన్నవారు రెగ్యులర్‌గా శనగలను తింటే ఆ సమస్య నుంచి బయటపడవచ్చు.

గుండె సమస్యలు తగ్గుతాయి: శనగలలో ఉండే ఆల్ఫాలినోలెనిక్ యాసిడ్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, కొలెస్ట్రాల్ లెవెల్స్‌ని తగ్గిస్తాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. వీటిలో ఉండే ఎమినో యాసిడ్స్, ట్రిప్టోఫాన్, సెరోటొనిన్ వంటి విటమిన్స్ మంచి నిద్రను అందిస్తాయి.

కాల్షియం మెండుగా: కాల్షియం అనగానే తక్కువ గుర్తొచ్చేవి పాలే కదా. కానీ శనగలలో కూడా పాలకు సమానమైన కాల్షియం ఉంటుంది. 100 గ్రాముల శనగలలో 164 మి.గ్రా కెలరీలు, 8.9 గ్రాముల ప్రొటీన్, 2.5 గ్రాముల ఫ్యాట్, 8.6 గ్రాముల ఫైబర్, 2.8 గ్రాముల ఐరన్ ఉంటాయి.

పీచు పదార్థాలు: శనగలు, కాబూలీ శనగల్లో కొవ్వులు తక్కువగా పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. శాకాహారులు ప్రతిరోజూ శనగలు తింటే నాన్ వెజిటేరియన్స్ పొందే అన్నిరకాల పోషకాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మీ డైట్‌లో శనగలను ఎలాంటి అనుమానాలు లేకుండా తినవచ్చని సూచిస్తున్నారు.

వృద్ధులూ! పడిపోకుండా... ఇవిగో మీకు కొన్ని జాగ్రత్తలు!

మహిళలు ప్రతి వయస్సులో తమను తాము జాగ్రత్తగా చూసుకోవాలి. వృద్ధాప్యంతోపాటు స్త్రీల శరీరంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. 40 ఏళ్ల తర్వాత మహిళల్లో ఎముకల నొప్పి ఎక్కువగా ఉంటుంది. స్త్రీల ఎముకలు మరింత దృఢంగా, తక్కువ మందంగా ఉండటం వల్ల స్త్రీలకు ఎముకల వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మహిళల్లో ఆస్టియోపోరోసిస్ అనేది మెనోపాజ్ తర్వాత ఎక్కువగా కనిపించే సమస్య. వయస్సులో, ఎముకలకు మద్దతు ఇచ్చే హార్మోన్లు తక్కువగా విడుదలవుతాయి.

మహిళల్లో వృద్ధాప్యంతో ఎముకలు బలహీనపడటాన్ని ఆస్టియోపోరోసిస్ అంటారు. ఈ స్థితిలో, ఎముక ద్రవ్యరాశి సాంద్రత తగ్గుతుంది, ఇది ఎముక పగుళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. మహిళలు పెద్దయ్యాక ఆడుగడుగునా జాగ్రత్తగా ఉండాలి. వారు ఎట్టి పరిస్థితుల్లోనూ పడిపోకూడదు. వారి ఎముకలకు గాయం వారిని తీవ్ర అనారోగ్యానికి గురి చేస్తుంది. వయసు పెరిగే కొద్దీ 'ఆస్టియోపెనియా' వచ్చే ప్రమాదం పెరుగుతుంది, దీని వల్ల ఎముకలు త్వరగా విరిగిపోతాయి.

మహిళలు ఏ వయసు వారైనా తమను తాము జాగ్రత్తగా చూసుకోవాలి. వాళ్ళు పడిపోకూడదు, జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా వృద్ధ మహిళలు జాగ్రత్తగా నడవాలి. ఒకసారి ఆమె పడిపోయి. ఆమె ఎముకలు గాయపడినట్లయితే, ఈ గాయం మరణానికి కూడా దారి తీస్తుంది. వృద్ధ మహిళలు పగుళ్లను నివారించడానికి, ప్రమాదవశాత్తు గాయాలను నివారించడానికి ఒక సమయంలో ఒక అడుగు వేస్తారు. మేము మీకు కొన్ని ప్రత్యేక చిట్కాలను చెబుతున్నాము, వీటిని మహిళలు పాటించినట్లయితే ప్రతిరోజూ జరిగే ప్రమాదాలను నివారించవచ్చు.

మీరు ఎముకలు విరగకుండా కాపాడుకోవాలంటే

వర్షపు రోజులలో బయటకు వెళ్లకుండా ప్రయత్నించండి. వర్షలో జారిపోతానేమో నన్న భయం ఎక్కువైంది. స్నానం చేసేటప్పుడు లేదా టాయిలెట్‌కు వెళ్లేటప్పుడు జారిపడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించండి.

బాత్‌రూమ్‌లో స్నానం చేసే సమయంలో మహిళలు ప్యాంటీలు ధరించకపోవడం చాలా ముఖ్యం.గోడ లేదా స్టాండ్ సహాయ్య తీసుకుని ప్యాంటీ వేసుకోవడానికి ప్రయత్నించడం చెడ్డ పద్ధతి. ఈ విధంగా ప్యాంటీలు ధరించడం వల్ల తుంటి ఎముక జారిపడి విరిగిపోయే ప్రమాదం ఉంది. స్నానం చేసిన తర్వాత, మీ దుస్తులు మార్చుకునే గదికి వెళ్లి, కుర్చీపై లేదా మీ మంచంపై కూర్చున్నప్పుడు మీ ప్యాంటీని ధరించండి.

టాయిలెట్‌కు వెళ్లేటప్పుడు, బాత్రూమ్ యొక్క ఫ్లోర్ పొడిగా ఉందని, జారిపోయే ప్రమాదం లేదని గుర్తించుకోండి. ముఖ్యంగా మహిళలు కమోడ్‌ను మాత్రమే ఉపయోగించాలి. కమోడ్ సీటు నుండి నేరుగా లేచేటప్పుడు, దానిని పట్టుకోవడానికి హ్యాండ్ రెస్ట్ కూడా పెట్టండి, దాని ద్వారా మహిళలు లేచండి. స్నానం చేసేటప్పుడు, స్నానం చేసేవారు బల్ల మీద కూర్చొని స్నానం చేస్తారని గుర్తుంచుకోండి, తద్వారా వారికి ఎలాంటి గాయాలు వచ్చే ప్రమాదం లేదు.

పడుకునే ముందు గది నేలను శుభ్రంగా, పొడిగా ఉంచండి. నేల తడిగా ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండండి. అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు, 3-4 నిమిషాలు మంచం మీద కూర్చోండి, ముందుగా లైట్ వేసి, ఆపై మంచం నుండి లేవాలని గుర్తుంచుకోండి.

టాయిలెట్‌కు వెళ్లేటప్పుడు, దాని తలుపును మూసివేయకూడదని గుర్తుంచుకోండి, ముఖ్యంగా రాత్రి సమయంలో, తలుపు తెరిచిన తర్వాత మాత్రమే టాయిలెట్‌కు వెళ్లండి. వీలైతే, టాయిలెట్‌లో అలారం బెల్‌ను అమర్చండి, తద్వారా ఏదైనా ఆత్యవసర పరిస్థితిలో, అలారం బటన్‌ను నొక్కడం ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వవచ్చు.

సీనియర్ సిటిజన్లు కుర్చీ లేదా మంచం మీద కూర్చోవాలి, ఆ తర్వాత మాత్రమే బట్టలు మార్చుకోవాలి. ఎముకలు దృఢంగా ఉండేలా వ్యాయామం చేయండి. కనీసం నడవండి.

స్త్రీలు తమ బరువును అదుపులో ఉంచుకుంటారు. మీ ఎత్తు, వయస్సు ప్రకారం బరువు ఉండాలో తెలుసుకుని, దానిని అనుసరించండి. అధిక బరువు ఎముకలపై ఒత్తిడి తెచ్చి ఎముకలను బలహీనం చేస్తుంది. అతిగా తినడం మానుకోండి. మీరు ఆకలితో ఉన్న దానికంటే తక్కువ తినకండి.

ఎముకలు దృఢంగా ఉండాలంటే ఇలాంటి ఆహారం తప్పనిసరి.

వృద్ధులు ముఖ్యంగా ఈ విధంగా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటారు:

గణాంకాల ప్రకారం, వృద్ధులు ఒకసారి పడిపోయి, ఎముకలపై గాయపడినట్లయితే, ఆ గాయం వారి మరణానికి దారి తీస్తుంది.

పతనం తప్పనిసరిగా పగుళ్లకు దారితీయదు, కానీ పతనం యొక్క కంపనం, శక్తి వృద్ధుల మొత్తం శరీరానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది.

వృద్ధులు బాత్రూంలో జాగ్రత్తగా నడుస్తారు. మెట్లు ఎక్కేటప్పుడు, రైలింగ్‌పై శ్రద్ధ వహించండి. పడిపోకండి. మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి.

ఒక స్త్రీ ఒక్కసారి పడిపోతే, ఆమె రాబోయే పదేళ్ల ముగియవచ్చని మీకు తెలుసా? పడిపోవడం వల్ల వారి ఎముకలు, కండరాలన్నీ నాశనం అవుతాయి.

కొవ్వు కరిగించుకోడానికి బంగాళదుంప తొక్క

మనం వంటకు ఉపయోగించే కూరగాయల్లో కొన్నింటిని వాటిపై ఉన్న తొక్కను తీసేసి వాడుతుంటాం. వాటిలో బంగాళదుంప ఒకటి. బంగాళ దుంపలతో తయారు చేసే ఏ వంటకమైనా చాలా టేస్టీగా ఉంటుంది. ఆలూ ఫ్రై, ఆలూ మసాలా కర్రీ, ఆలూ-టమాటా కర్రీ ఇలా రకరకాలుగా వండుకుంటాం. బంగాళ దుంపను ఇష్టపడని వారు చాలా తక్కువగా ఉంటారు. దాదాపు అందరూ ఎంతో ఇష్టంగా తినే బంగాళదుంపలే కాదు వాటి తొక్కల్లోనూ ఔషధ గుణాలున్నాయి.

బంగాళదుంప తొక్కల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ బారిన పడకుండా సహాయపడుతాయి. వీటిలో ఉండే పొటాషియం రక్త పోటును అదుపులో ఉంచుతుంది. బంగాళదుంప తొక్కలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి. మరి బంగాళాదుంపలను తొక్కతో సహా తినలేం కదా. తొక్కలో ఉండే పోషకాలు కూడా పొందాలంటే వాటినెలా పొందాలో తెలుసుకుందాం.

బంగాళ దుంపలను తొక్కతో సహా బాగా కడగాలి. బంగాళాదుంపల నుంచి తొక్కను వేరుచేసి ముక్కలుగా తరగాలి. ఈ ముక్కలను ఒక గ్లాస్ నీటిలో వేసి 10 నిమిషాల పాటు బాగా మరిగించాలి. ఈ నీటిని పడకట్టి గోరువెచ్చగా అయిన తర్వాత తాగాలి. ఇందులో రుచికోసం 1 టీ స్పూన్ తేనెను కూడా కలుపుకోవచ్చు. ఇలా బంగాళదుంప తొక్కలతో చేసిన నీటిని తాగడం వల్ల అధిక బరువు కూడా తగ్గిచ్చు.

వీటిలో ఉండే ఫైబర్ శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో ఉపయోగపడుతుంది. యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా సహాయపడుతాయి. తొక్కలను పేస్ట్ చేసి గాయాలపై లేపనంగా రాస్తే అవి త్వరగా మానిపోతాయి. బంగాళాదుంప తొక్కల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఈ నీటిని తాగితే రక్తహీనత సమస్య కూడా తగ్గుతుంది.

బంగాళదుంప తొక్కల పేస్ట్‌ను ఒక గిన్నెలోకి తీసుకుని ఈ పేస్ట్ లో ముల్తానీ మట్టి లేదా, గంధం కలిపి ముఖానికి ప్యాకల్‌లా వేసుకుంటే మృత కణాలు తొలగిపోతాయి. మొటిమలు, మచ్చలు, ముడతలు తగ్గి ముఖం నిగారింపు పెరుగుతుంది.

మునగ ఆకుతో ఒక నెలలోనే ఒత్తైన జుట్టు మీ సొంతం

ప్రస్తుతం ఇప్పుడున్న బిజి బిజి రోజుల కారణంగా ఏదైనా వెంటనే అయిపోవాలి. కారణం సమయం లేకపోవడం. గంటల్లోనే, రోజుల్లోనే రిజల్ట్ కోసం ఎదురు చూస్తుంటారు. అయితే అలా తొందరగా అయ్యే వాటిల్లో పాజిటివ్ కంటే నెగిటివ్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటుంది. ఈ బిజి లైఫ్ కారణంగా ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా శరీరానికి రెస్ట్ ఇవ్వకుండా పనుల్లో నిమగ్నమైపోతున్నారు. అనంతరం జబ్బుల బారిన పడుతున్నారు. అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. దీంతో ఆస్పత్రుల వెంట తిరిగి తిరిగి మందు బిళ్లలను మింగుతున్నారు. కాస్త సమయాన్ని వెచ్చిస్తే ఇంట్లో ఉండే కొన్ని రకాల పద్ధతులతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఏమీ ఉండవు.

ఇప్పుడు చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా జుట్టు అతిగా రాలుతూ ఉంటుంది. జుట్టు రాలడానికి అడ్డుకట్ట వేస్తే మిగిలిన సమస్యలు కూడా సర్దుకుంటాయి. అడవారికి ముఖ్యంగా జుట్టుతోనే మరింత అందం తోడవుతుంది. జుట్టుకు మేలు చేసే వాటిల్లో మునకకు ఒకటి. మునగాకు నుంచి తయారు చేసిన అయిల్ జుట్టుకు చాలా మేలు చేస్తుందని పలు అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. మరి మునగాకునను ఎలా వాడితే ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

మునగ ఆకుతో హెయిర్ ప్యాక్: ఈ హెయిర్ ప్యాక్ వేసుకోవడానికి రెండు చెంచాల మునగ ఆకు పొడర్‌కి, రెండు టేబుల్ స్పూన్ల బాదం నూనె, 1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్‌ను కలపండి. దీన్ని జుట్టుకు బాగా పట్టించాలి. గంటసేపు తర్వాత షాంపూతో తలస్నానం చేయడం. ఇలా వారానికి ఒక్కసారైనా ఈ ప్యాక్ వేసుకుంటే జుట్టు రాలడం తగ్గిపోవడమే కాకుండా ఒత్తుగా నిగనిగలాడుతూ ఉంటుంది.

మునగ ఆకు ఆయిల్: బాదం నూనె లేదా కొబ్బరి నూనెను తీసుకోండి. దానితో 2 - 3 చుక్కల మునగ విత్తన నూనెను కలపండి. రెండింటిని బాగా కలిపి తలకు రాసుకోవాలి. ఆ తర్వాత ఓ ఐదు నుంచి 10 నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి. ఇలా ఓ అరగంట సేపు ఉంచి షాంపూతో కడిగేసుకోవడమే.

మునగ ఆకులు జట్టు పెరుగుదలకు సహాయపడతాయి. ఈ ఆకుల్లో ఉంటే విటమిన్ సి మీ తలకు చాలా మేలు చేస్తుంది. ఈ విటమిన్ కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రక్త ప్రసరణను కూడా పెంచుతుంది. అలాగే జుట్టు మూలాలను బలపరుస్తుంది. ఇది ఒమేగా-త్రీ ఫ్యాటీ యాసిడ్‌లను కలిగి ఉంటుంది. అలాగే జుట్టుకు సహజంగా తేమను అందిస్తుంది. మునగ ఆకుల్లో అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీ జుట్టు కణాలను బలపరుస్తుంది. కాబట్టి జుట్టు రాలడం కూడా తగ్గుతుంది.

ఈనెల 30, 31వ తేదీల్లో జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ ఉద్యోగస్తుల ఆటల పోటీల ఎంపికలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాస్థాయి సివిల్ సర్వీసెస్ పురుషులు మరియు స్త్రీల విభాగాలలో ఉద్యోగస్తులకు 18 క్రీడాంశాలలో క్రీడా ఎంపికలు ఈనెల 30, 31 తేదీలలో నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున ఎల్ వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సివిల్ సర్వీసెస్ ఉద్యోగస్తుల పోటీలు 30, 31వ తేదీల్లో అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరుగునున్నాయి. సెలక్టన్లలో సెలెక్ట్ అయిన వారు రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ ఎంపికలో పెస్టెంబర్ నాలుగో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు అఖిల భారత సివిల్ సర్వీసెస్ క్రీడల పోటీల్లో పాల్గొంటారు. సివిల్ సర్వీసెస్ ఉద్యోగస్తులు తమ గుర్తింపు ధృవ పత్రాలతో తమ పేరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అనకాపల్లి నందు నమోదు చేసుకోవలెను అని కోరారు. పూర్తి సమాచారం కొరకు పి.వి.నాగేశ్వరరావు హ్యాండ్ బాల్ కోచ్ ఫోన్ నెంబరు 7382 84 1568 అలాగే మరో కోచ్ రాంబాబు ఫోన్ నెంబరు 9885 503819 వారిని సంప్రదించవలసిందిగా కోరారు.

జివిఎంసి క్రికెట్ జట్టు అద్భుత విజయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జింక్ మైదానంలో జరిగిన జివిఎంసి, ఇన్కమ్‌టాక్స్ జట్ల మధ్య పీడిసిఏ ఇన్విట్యూషన్స్ ఫుల్ సి మ్యాచ్లో జివిఎంసి జట్టు 157 పరుగుల భారీ విజయం సాధించిందని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మొదటగా బ్యాటింగ్ చేసిన జివిఎంసి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే నష్టపోయి 196 పరుగుల భారీ స్కోరు చేసిందన్నారు. జివిఎంసి తరఫున ప్రశాంత్ 102, నరేష్ 22, రాము సతీష్ 21 పరుగులు చేశారని తెలిపారు. ఇన్కమ్ టాక్స్ జట్టు తరఫున అమిత్ 2 వికెట్లు సాధించారు.

అనంతరం బరిలోకి దిగిన ఇన్కమ్ టాక్స్ జట్టు 12.5 ఓవర్లలో కేవలం 39 పరుగులు మాత్రమే చేసి అంతా అవుట్ అయ్యారు. జివిఎంసి తరఫున సుబ్రమణ్యం 4, కెప్టెన్ శివ 2, త్రినాథ్ 2 వికెట్లు తీసి జివిఎంసి విజయంలో ముఖ్య భూమిక వహించారు. జివిఎంసి జట్టును ముఖ్యంగా సెంచరీ సాధించిన ప్రశాంతను అదనపు కమిషనర్ టీమ్ మేనేజర్ సన్నీ అభినందించారు.

మూర్ఖుల్ని పోల్చుకోవడం ఎలా

ప్ర: మూర్ఖులకి దూరంగా ఉండమని చెప్తుంటారు. మూర్ఖులేవో పోల్చు కోవడం ఎలాగ?

జ: మూర్ఖస్య పంచ చిహ్నాని
గర్వీ దుర్వచనీ తథా ।
హఠీ చాప్రియవాదీ చ
పరోక్షం నైవ మన్యతే ॥

మూర్ఖుని ఐదు లక్షణాలు: 1) గర్వం ఎక్కువగా వుండటం, 2) చెడ్డమాటలు మాట్లాడే నైజం, 3) మొండి పట్టుదల, 4) అప్రియంగా మాట్లాడటం, వాదించడం, 5) ఎదుటివాళ్ళు చెప్పిన దాన్ని వ్యతిరేకించి దానిని కాదనటమే లక్ష్యంగా పెట్టుకోవడం. ఈ లక్షణాలున్నవారిని 'దూరంగా' వదలిపెట్టాలని శాస్త్రం.

పార్టీ మార్పుపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలోకి వచ్చిన వెళ్లబోనని గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ బహిష్కృత నేత రాజా సింగ్ మంగళవారం స్పష్టం చేశారు. తాను హిందూ వాదినని, హిందూ రాష్ట్రం కోసమే కొట్లాడతానని పేర్కొన్నారు. తనపై విధించిన సస్పెన్షన్‌ను పార్టీ త్వరలోనే ఎత్తివేస్తు ందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్‌లోనే పోటీ చేస్తానని చెప్పారు. ఒకవేళ బీజేపీ టికెట్ ఇవ్వకుంటే పార్టీ మారుతారా లేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా? అని మీడియా ప్రశ్నించగా బీజేపీ టికెట్ వస్తుందని తనకు నమ్మకం ఉందని చెప్పారు. అసరమైతే రాజకీయాలకు కొంత విరామం ప్రకటించి హిందూ రాష్ట్రం కోసం పనిచేస్తానని వెల్లడించారు. అంతేకానీ లౌకిక పార్టీల్లోకి వచ్చినా వెళ్లేది లేదని తేల్చిచెప్పారు.

బీజేపీ స్టేట్ కమిటీ కానీ, సెంట్రల్ కమిటీ కానీ తన విషయంలో సానుకూలంగా ఉందని చెప్పారు. తనపై విధించిన సస్పెన్షన్ వేటును ఎత్తివేయడానికి వారు సరైన సమయం కోసం చూస్తున్నారని రాజాసింగ్ వివరించారు. ఆ దైవం తొందర్లోనే వస్తుందని, మళ్లీ గోషా మహల్ నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తానని చెప్పారు. గోషామహల్ నియోజకవర్గం అభ్యర్థి ఎంపిక బీఆర్ఎస్ చేతిలో లేదని రాజా సింగ్ చెప్పారు. అక్కడ బీఆర్ఎస్ తరఫున ఎవరిని నిలబెట్టాలనేది నిర్ణయించేది ఎంఐఎం పార్టీయేనని ఆరోపించారు. ఓటైనే సొదరులు ఎవరి పేరు చెబితే వారికే కేసీఆర్ టికెట్ ఇస్తారని విమర్శించారు.

హొంగార్డులకు జగన్ పాదయాత్ర హామీలు హామీలేనా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్నికల మేనిఫెస్టోను 95 నుంచి 98 శాతం అమలు చేశామని అర్భాటంగా చెప్పుకుంటున్న జగన్ సర్కార్ నిత్యం క్రమశిక్షణ, సేవా స్ఫూర్తితో పనిచేస్తున్న హొంగార్డులకు ఇచ్చిన హామీ మాత్రం గుర్తుకు రావడం లేదు అని సీపీఐ జిల్లా నాయకులు కోన లక్ష్మణ విమర్శించారు.

సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏజటీయూసీ నాయకులు వాయిబోయిన శేఖర్‌తో జరిగిన విలేఖరుల సమావేశంలో కోన లక్ష్మణ మాట్లాడుతూ పాదయాత్రలో సైతం హొంగార్డులను ఆదుకుంటానని జగన్ హామీ ఇచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటినా హొంగార్డుల సమస్యలపైనా, వారికిచ్చిన హామీలపైనా దృష్టి లేదున్నారు, తెలంగాణ ప్రభుత్వం కంటే అధికంగా క్యాజువల్ సెలవులు ఇస్తామని చెప్పిన జగన్. పూర్తిగా హొం గార్డలను మోసం చేశారని, మరోవైపు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హొంగార్డులకు జీవిత బీమాను రూ.30 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హొంగార్డుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచి . 11వ వేతన సవరణ సంఘం సూచనల మేరకు హొంగార్డుల వేతనం, ఇతర అలవెన్సులు పెంపుపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలన్నారు పదవీ విరమణ తర్వాత రూ.10 లక్షల గ్రాట్యుటీ చెల్లింపు అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరముందన్నారు. హొంగార్డుల వేతనం, ఇతర అలవెన్సులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.

మూడేళ్ల క్రితం జగన్ సర్కార్ రూ.600 నుంచి రూ.710కి పెంచుతూ ఉత్తర్వులిచ్చిన ఇంతవరకు అవి కార్యరూపం దాల్చలేదన్నారు హొంగార్డులకు పెంచిన రూ.110తో కలిపి మొత్తం రూ.710 అమలవుతుందా లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వాలని దీనివల్ల దాదాపు 16,618 మంది హొంగార్డులకు మేలు జరుగుతుందిన్నారు. తక్షణమే హొం గార్డ్ లు హామీ అములు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సై, ఆర్ఎస్ఐ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎస్.ఎల్.పి.ఆర్.బి ఆధ్వర్యంలో నిర్వహించు స్పెషెంథరి క్యాడెట్ ట్రైనీ ఎస్ఐ, ఆర్ఎస్ఐల పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా విశాఖపట్నం రేంజ్‌కు సంబంధించి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన 800 మంది అభ్యర్థులకు దేహదారుఢ్య (ఫిజికల్ మెజర్మెంట్ అండ్ ఫిజికల్ ఎఫిషియన్సీ) పరీక్షలను కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో విశాఖపట్నం రేంజ్ డీఐజి ఎస్.హరికృష్ణ అనకాపల్లి జిల్లా ఎస్పీ కే.వి.మురళీకృష్ణ వారి ప్రత్యేక పర్యవేక్షణలో పరీక్షలు జరిగాయి.

సోమవారం మొత్తం 800 మంది అభ్యర్థులకు గాను, 582 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి మాట్లాడుతూ విశాఖపట్నం రేంజ్ పరిధిలో దేహదారుఢ్య పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులకు ఎస్ఎల్ పీఆర్బి వారి ఆధ్వర్యంలో ఆధునాతన టెక్నాలజి ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల నిర్వహణ పూర్తి పారదర్శకంగా ఉంటుందని అన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా పుట్టిన తేదీకి సంబంధించిన, కనీస విద్యార్హతకు సంబంధించిన, కుల ధ్రువీకరణకు సంబంధించిన, ఓబీసీ నాన్ క్రిమిలేయర్ అయితే రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న నాన్ క్రిమిలేయర్, ఆబారిజన్ ఎస్టి అయితే వాటికి సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, అటెస్టెడ్ జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలి. అభ్యర్థులకు మొదటగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ పరిశీలన అనంతరం ఎత్తు, ఛాతి, బరువుకు సంబంధించిన ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. వాటిలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 1600 మీటర్స్ రన్, తదనంతరం 1600 మీటర్స్ రన్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 100 మీటర్స్ రన్ మరియు లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, నోడల్ ఆఫీసర్ దిలీప్ కిరణ్, అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, అధికారులు, మినిస్ట్రీయల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాడుక భాష పితామహుడు గిడుగు రామమూర్తి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గిడుగు వెంకట రామమూర్తి తెలుగు వాడుక భాషను వచనను అమలులోనికి తీసుకువచ్చిన సంస్కర్త అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి కొనియాడారు. గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గిడుగు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలో తీసుకురావడానికి కృషి చేసిన గిడుగు రామ్మూర్తి మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగు భాషలోనే నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. ఈ రోజుల్లో అక్షరాస్యత పెరిగేందుకు, విద్య, పత్రికల ద్వారా లోకజ్ఞానం, వివిధ శాస్త్రాల విజ్ఞాన విషయాలు తెలుసుకునేందుకు వాడుక భాష మాధ్యమమైందన్నారు. భాషను సరళీకృతం చేసిన అభ్యుదయ వాదిగా గిడుగును అభివర్ణించారు. పరిపాలన అధికారి ఏ. శ్రీనివాసరావు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి మనకు అందించిన వాడుక భాషను ఉపయోగిస్తూ తెలుగు భాషను మరింత అభివృద్ధి చేసేందుకు మనం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రంలో శ్రీనివాసునికి పంచామృత అభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవేంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయ ధర్మకర్తలు దుర్గా బాలాజి ఉమాదేవి దంపతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లికి పట్టు వస్త్రాల సమర్పణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బుధవారం పట్టణంలోని గ్రామదేవత సత్తెమ్మతల్లి పండగ సందర్భంగా గౌరీ సేవా సంఘం సభ్యులు మంగళవారం అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారి సమర్పించారు. స్థానిక శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నుండి శ్రీ గౌరీ అమృత వర్షిణి. శ్రీ గౌరీ గీతా మహిళా మండలి భక్తులు ఊరేగింపుగా శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ పంచాయతన దేవాలయం అధ్యక్షులు బొడ్డేడ సన్యాసి నాయుడు. కార్యదర్శి బుద్దా రమణాజి, కోశాధికారి. కర్రి శివ సూర్యనారాయణ, ఆళ్లలక్ష్మి, నర్సింగరావు. బాలకృష్ణ, పెంటకోట ఉమామహేశ్వర రావు, పెంటకోట సుబ్రమణ్యం, ఎల్లపు రమణ, ఆలయ పురోహితులు, గోపాలకృష్ణ శర్మ, శేష తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ సుబ్బరాజుకు అభినందనలు తెలిపిన పీరుమూరి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి డిఎస్పి సుబ్బరాజును జనసేన అనకాపల్లి నియోజక వర్గం ఇన్‌చార్జ్ పరుచూరి భాస్కరరావు కలిసి అభినందనలు తెలిపారు. రెండున్నర సంవత్సరాలుగా కనిపించకుండా పోయిన అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామానికి చెందిన మైనర్ బాలికను జనవాణి కార్యక్రమం అనంతరం కేవలం 9రోజుల్లో ప్రత్యేక శ్రద్ధతో భువనేశ్వర్‌లో జాడను కనుగొని ఆ బాలికను తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పజెప్పినందుకు గాను డీఎస్పీ సుబ్బరాజుని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

3 లీటర్ల నాటు సారా పట్టివేత

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మరుపాక పంచాయతీ రాయవరం గ్రామానికి చెందిన రవి సత్తిబాబు s/o రాజుల అనే వ్యక్తి నుండి మూడు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు తెలిపారు. నాటు సారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

అన్య మతస్తులను, నేరస్తులను టీటీడి పాలకవర్గంలో నియమించడం తగదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శేషాచలం అడివిలో ఎర్రచందనం స్మగ్లర్లు బ్లాస్టింగులు చేయడంతో వన్యప్రాణులు భయాందోళన చెంది జన సంచారం ఉన్న ఆలిపిరి, శ్రీవారి మెట్ల మార్గం వైపుకు వచ్చి భక్తులపై దాడులు చేస్తున్నాయని టిడిపి అనకాపల్లి పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతిరోజు వైసీపీ నాయకులు పోలీసుల అండదండలతో ఎర్ర చందనం దుంగలను దోచుకోవడంతో స్వామి వారి భక్తులు వన్యప్రాణులకు బలైపోతున్నారని అన్నారు. వైసీపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి తిరుమలలో గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులకు అగచాట్లు కల్పించారని సామాన్య మధ్య తరగతి ప్రజలు కుటుంబ సమేతంగా తిరుమలకు వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. కొండపైన మంచి నీరుతో సహా అన్ని రేట్లు విపరీతంగా పెంచేసారని, ఆన్‌లైన్ సిస్టం పెట్టి భక్తులు నెట్ సెంటర్లు ఆశ్రయించే విధంగా, వారికి అధిక ధరలు చెల్లించే విధంగా బుక్ చేసుకుని రావాలని దేవస్థానం, పాలక మండలి ఆదేశించిందని, అలాగే భక్తులు కుటుంబంతో వచ్చినవారు ఉండేందుకు గదుల అద్దెలు పెంచేసారని, ఆర్జిత సేవా టికెట్లు సామాన్య భక్తులకు అందుబాటులో లేవని, ఈ విధంగా వైసి సుబ్బారెడ్డి పాలనలో సాగిందని, ఇక కరుణాకర్ రెడ్డి వచ్చిన దగ్గర నుండి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం కోసం బ్లాస్టింగులు చేయడం వల్ల వన్యప్రాణులు పులులు, చిరుతలు, ఎలుగు బంటులు వంటివి ఆలిపిరి, శ్రీవారి మెట్లు మార్గంలో నడకదారి వచ్చే భక్తులపై విరుచుకు పడుతున్నాయని, ప్రాణహాని, గాయాలతో చిన్నపిల్లలతో సహా పెద్దలు కూడా భయాందోళనలో తిరుమలకు రావడానికి భయపడుతున్నారని మెట్ల మార్గం ఉరోజు వేల సంఖ్యలో నడిచే భక్తులు లేక భాళీగా కనపడుతున్నాయని అన్నారు. ఇటువంటి దుస్థితిని అన్యమతస్తులకు చైర్మన్ పదవులు, నేరస్తులను దేవస్థాన సభ్యులుగా నియమించి తిరుమల ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని దీనిపై హిందువులు, మతాధిపతులు, ఆందోళన చేస్తున్నా దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ధర్మారెడ్డి, చైర్మన్ తిరుమల ప్రతిష్టను మేమే కాపాడుతున్నామని బింకాలు పలుకుతూ హిందువులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. సామాన్య భక్తులను గంటల తరబడి తనిఖీల పేరుతో ఆలిపిరి వద్ద నిలిపివేస్తున్నారని, నంపు విగ్రహాలకు మాత్రం కొండపైకి లైసెన్సులు ఇస్తున్నారని, ముఖ్యమంత్రి రెడ్డి సామాజి వర్గానికి రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ టీసీలను ఉద్ధరించామని జగన్‌మోహన్ రెడ్డి తన కులం వారికి 150 పైన చైర్మన్ పదవులు,

780 మందికి డైరెక్టర్ పదవులు అనలైన సినలైన పెత్తందారులకు ఇచ్చి ప్రత్యర్థులైన తెలుగుదేశం జనసేన వారిపై పెత్తందారులపై పోరాటం చేస్తున్నామని గురువింద గింజ సామెతను గుర్తుకు తెస్తున్నారని అన్నారు. ఆటవీ శాఖను నిర్వీర్యం చేసి శేషాచలం అడవులను నరికి వేస్తూ అక్రమ సంపాదన కోసం వన్య ప్రాణులను భక్తులపైకి ఉసిగొల్పుతున్నారని వెంకటరావు విమర్శించారు. దీనిపై కేంద్రం జోక్యం చేసుకుని భక్తులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, శేషాచలం అడవిని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని వెంకటరావు కోరారు.

నాడు-నేడు పనుల్లో మరమ్మతులకు తొలి ప్రాధాన్యం

విజయనగరం: నాడు - నేడు రెండో దశలో భాగంగా జిల్లాలో చేపట్టిన పనుల్లో మేజర్, మైనర్ మరమ్మతులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిఎస్ విద్యా, ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కెజిబివిలు, అంగన్ వాడీల్లో జరుగుతున్న నాడు - నేడు రెండో దశ పనులపై కలెక్టరేట్ అడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గుర్తించిన 731 పనుల ప్రస్తుత స్థితిని కలెక్టర్ ఆరా తీశారు. 211 చోట్ల అదనపు తరగతి భవనాలకు అనుమతులు ఇచ్చినా ఇంకా కొన్ని చోట్ల పనులు ప్రారంభం కాకపోవటంపై కలెక్టర్ విచారం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి బి. లింగేశ్వరరెడ్డి పనుల నివేదికను వెల్లడించారు. జిల్లాలో జూనియర్ కళాశాలలు, పాఠశాలలు, అంగన్ వాడీల్లో 731 చోట్ల పనులు చేపట్టామని అవన్నీ అంతిమ దశలో ఉన్నాయని వివరించారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిఎస్ మాట్లాడుతూ నాడు-నేడు రెండో దశ పనుల్లో మరమ్మతులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు తరగతి భవనాలకు సంబంధించిన పనులను సెప్టెంబర్ 15వ తేదీ లోగా పూర్తి చేయాలని నిర్దేశించారు. జరుగుతున్న పనుల తాలూక నివేదికలను ఎప్పటికప్పుడు అన్‌లైన్లో అప్‌డేట్ చేయాలని సూచించారు. విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని చెప్పారు. ఒకవేళ ఎక్కడైనా అదనపు తరగతి భవనం అవసరం లేకపోతే తదుపరి చర్యల నిమిత్తం డీఈవో ద్వారా తనకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. సివిల్ వర్కులు పూర్తి అయిన చోట ఫర్నిచర్ వర్కులు పిలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న కొన్ని సమస్యలను ఎంఈవోలు, ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీఈవో బి. లింగేశ్వర రెడ్డి, ఎస్.ఎస్.ఏ. ఈఈ ఎం. శ్రీనివాసకుమార్, ఎంఈవోలు, హెచ్. ఎం.లు, డీఈలు, ఏఈలు, ఐసీడీఎస్ సీడీపీఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు జిల్లా స్థాయి రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

విజయనగరం: విజయనగరం లోని టీటీడీసీ లో విజయనగరం జిల్లా లోని పంచాయతీ కార్యదర్శులకు, యూత్ హాస్టల్ లో పార్వతీపురం (మన్యం జిల్లా) పంచాయతీ కార్యదర్శులకు జిల్లా స్థాయి రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభించడమైనది , ఈ శిక్షణ కార్యక్రమును విజయనగరం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహన అధికారి, కె రాజకుమార్ ప్రారంభించరు, ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పంచాయతీ కార్యదర్శుల పరిపాలన సామర్థ్యాలను పెంపొందించడం కోసం ఈ శిక్షణ కార్యక్రమం కి రూపకల్పన చేసారు, ఈ శిక్షణ లో భాగం గా పంచాయతీ రాజ్ చట్టం , గ్రామ పంచాయతీ పరిపాలన వ్యవహారాల, జిల్లా ఆఫీసు మనుల్, CCA రూల్స్ , నోటింగ్ డ్రాఫ్టింగ్ నైపుణ్యాలు , MGNREGS, స్వామిత్వా , తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం తో పాటు లేఔట్ కి అనుమతి ఇవ్వటం పైన స్వామిత్వా భూ సర్వే పైన క్షేత్ర స్థాయికి తీసుకు వెళ్లి అవగాహన కల్పిస్తారు , విజయనగరం జిల్లా లోని 27 మండలంలోని 150 పంచాయతీ కార్యదర్శులకు మొదటి విడతలో 3 తరగతి గదుల్లో పార్వతీపురం మన్యం జిల్లా లోని 15 మండలంలోని 98 పంచాయతీ కార్యదర్శులకు 2 తరగతి గదుల్లో 50 మంది చప్పున్న విభావించి శిక్షణ ఇచ్చారు , సామర్లకోట లోని (PR&RD)కి చెందిన ప్రాంతీయ శిక్షణ కేంద్రం లో తర్పీదు పొందిన మాస్టర్ ట్రైనీలు పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ పరిపాలన వ్యవహారాల పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమలలో విజయనగరం జిల్లా శిక్షణ కార్యక్రమాల ఇంచార్జ్ ఏ. దేముడు , పార్వతీపురం మన్యం జిల్లా శిక్షణ కార్యక్రమాల ఇంచార్జ్ ఈ. జయరామలక్ష్మి , మాస్టర్ ట్రైనర్లు వెంకటరమణ , తిరుపతి నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

కొన్ని ఛానెళ్ళు నిలిపివేసే కేబుల్ టి వి కనెక్షన్లు తొలగించుకోండి

విజయవాడ, (విశాఖ సమాచారమ్): మల్టీ సిస్టం ఆపరేటర్లు(ఎం ఎస్ ఓ)కొన్ని ప్రాంతాల్లో ఎవరో వత్తిడిపై కొన్ని వార్త ఛానెళ్ల ప్రసారాలు నిలిపివేస్తూ ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కుని హరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. స్థానికంగా వున్న ప్రజాప్రతినిధులు లేదా ప్రభుత్వంలో వున్న కొందరు నాయకులు అధినేతల మెప్పుకోసం పలు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో తమకు ఇష్టం లేకపోవటం లేదా వ్యతిరేకంగా వున్న వార్తలు ఉన్నట్లు ప్రసారం చేసే ఛానెళ్ళను నిలిపి చేసేలా ఎం ఎస్ ఓ లమీద ఒత్తిడి తేవటం సహించరాని విషయం అని అగ్రహిస్తున్నారు. అలా నిలిపివేసే హక్కు వారికి లేదని, ఒకవేళ ఇలాగే ఇస్తామని కేబిల్ ఆపరేటర్లు చెపితే వెంటనే కేబిల్ కనెక్షన్ తొలగించమని డిమాండ్ చెయ్యాలని పలువురు కోరుతున్నారు.వారి ఇస్తారాజ్యంకోసం వెల్లడన్నారు. అలాగే డిష్ టివి కనెక్షన్ వెంటనే పొందటమేకాక ఎంఎస్ ఓ లకు చెల్లించే నెలసరి బిల్లులో మూడవ వంతు కంటే కూడా తక్కువ రేటులో వుండే డి టి హెచ్ (సాటిలైట్)కనెక్షన్ పొంది తక్కువ రేట్ లో నాణ్య మైన స్పష్టమైన డిజిటల్ ప్రసారాలు పొందవచ్చని పలువురు పేర్కొం టున్నారు.

కనుక ఎక్కడైనా కేబుల్ ఆపరేటర్లు కొన్ని ఛానెళ్లు నిలిపివేస్తే వెంటనే దాన్ని తొలగించుకుని, తక్కువ బిల్లు తో ఎక్కువ నాణ్యమైన ప్రసారాలు ఏవిధమైన అడ్డంకులు లేకుండా నేరుగా పొందెందుకు డిష్ టి వి (ఏ కంపెనీ అయినా డిష్ వాడుక పదం) కనెక్షన్ పొంది అన్ని వివరాలు తెలుసుకునే హక్కును కాపాడుకోవాలని కోరుతున్నారు.

ఎకో-వైజాగ్ రక్షాబంధన్ కు జివిఎంసి బహుమతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో ప్రతి ఇంటా అన్నా-చెల్లెల్లు, అక్కా-తమ్ముళ్లు ఎంతో ఆనందంగా అనురాగబంధంతో జరుపుకోనున్న రక్షాబంధన్ సంబరాలను, పర్యావరణహితంగా ఎకో గ్రీన్ కు సహకరిస్తూ ఎకో రక్షాబంధన్ అందరూ ఆనందంగా జరుపుకోవాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా, ప్రతి ఇంటా అన్నా-చెల్లెల్లు, అక్కా-తమ్ముళ్లు రక్షాబంధన్ ను ఎకో-రక్షాబంధన్‌గా జరుపుకునేందుకు, వారిలో స్ఫూర్తిని కలిగిస్తూ ప్రోత్సహించుటకు గానూ జివిఎంసి ఒక అద్భుతమైన పోటీలను నిర్వహిస్తుంది. రక్షాబంధన్ నాడు మీ అక్క, చెల్లెళ్లకు, అన్నా - తమ్ముళ్లు ఒక బహుమతిగా, మీ అనురాగ బంధానికి చిరకాలం గుర్తుగా ఒక మొక్కను నాటాలని లేదా మొక్కను కానుకగా బహుకరించాలని, ఎకో గ్రీన్ కు సహకరిస్తూ ఎకో-వైజాగ్ రక్షాబంధన్ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని జివిఎంసి సూచిస్తుంది.

ఈ విషయమై, ఎకో వైజాగ్ అభివృద్ధి దిశగా ఎకో గ్రీన్ కార్యక్రమాలకు మా బాధ్యతగా మేం సిద్ధమంటూ ముందుకు వచ్చిన.., భారత క్రికెటర్, జివిఎంసి ఎన్విరాన్మెంటల్ బ్రాండ్ అంబాసిడర్ కోన శ్రీకర్ భరత్, మిస్ సౌత్ ఇండియా 2022 చరిష్మా కృష్ణ, రక్షాబంధన్ పండుగకు ముందస్తుగా అందరికీ స్ఫూర్తిని కలిగించేటట్లు.., చెల్లెలుగా చరిష్మా కృష్ణ, శ్రీకర్ భరత్ కు రాఖీ కట్టగా, అన్నగా భరత్ ఒక మొక్కను చెల్లెలకు బహుకరిస్తున్న సన్నివేశాలను చిత్రీకరించి జివిఎంసి సోషల్ మీడియా ద్వారా ప్రచారంలో ఉంచింది.

నగరంలో రక్షాబంధన్ పండుగను, ఎకో-వైజాగ్ రక్షాబంధన్ గా జరుపుకునేందుకు, అన్నా తమ్ముళ్లు, మీ అక్కా చెల్లెళ్ళ కు ఒక మొక్కను బహుకరిస్తున్నట్లు లేదా మొక్కను నాటుకున్నట్లుగా ఫొటో లేదా సెల్ఫీలను తీసి జివిఎంసి నిర్వహిస్తున్న ఎకో-వైజాగ్ రక్షాబంధన్ పోటీల నందు పాల్గొని, EcoVizagRakshabandhan హేష్ టాగ్ ను ఉపయోగించి, జివిఎంసి సోషల్ మీడియా నందు Twitter:GVMC_VISAKHA, Insta: gvmc_visakhapatnam, Facebook: GVMC.VISAKHA టాగ్ చేసి పోస్ట్ చెయ్యాలని, ఉత్తమమైన ఫొటోలకు 5, 3 మరియు 2 వేల రూపాయల నగదులను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా జివిఎంసి అందించనుందని కమిషనర్ తెలిపారు. ఈ విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు, ఎకో-వైజాగ్ అభివృద్ధి దిశగా ప్రజలందరూ సహకరించేందుకు స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని కలిగించేందుకే ఎకో-వైజాగ్ రక్షాబంధన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అందరూ భావించాలని కమిషనర్ తెలిపారు.

సరైన ప్రణాళికతో కృషి చేస్తే విజయం సాధించడం సులభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మనలోని బలం, బలహీనతలను తెలుసుకుని ఒక ప్రణాళిక ప్రకారం కృషి చేస్తే విజయం సాధించడం సాధ్యమేనని, కడప జిల్లా నవోదయ విద్యాలయ లో చదువుకున్న తాను మొదట వైద్యవృత్తిలో ప్రవేశించి తర్వాత సివిల్స్ కు ఎంపిక అయినట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున చెప్పారు.

మంగళవారం ఉదయం కొమ్మాదిలోని జవహర్ నవోదయ విద్యాలయం లో విద్యాయల నిర్వాహక కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నవోదయ విద్యాలయం లో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను వినియోగించుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవడం సాధ్యమేనని అన్నారు. విద్యాలయానికి నాలుగు తరగతి గదులు, పది కంప్యూటర్లు, రెండు బోర్డు , పార్ట్ టైం డాక్టర్ సదుపాయాలను అందించడంతోపాటు స్టాఫ్ క్వార్టర్స్, రోడ్డ మరమ్మత్తులు చేయడానికి వీలుగా సీ. పీ.డబుల్ యు. డీ కి సిఫారసు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే.సంజయ్ కలెక్టరుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మదర్ అండ్ చైల్డ్ కళాపృత్తాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.

అనంతరం పాటశాల సిబ్బంది కలెక్టర్ డా.ఏ.మల్లికార్జునని ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ కే.సంజయ్ , విశాఖ వేలి పాటశాల ప్రిన్సిపాల్ ఈశ్వరీ ప్రభాకర్, అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, నవోదయ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

"dhai akar" లేఖారచన పోటీ

భారత తపాలా శాఖ వారు జాతీయ స్థాయిలో "dhai akar" లేఖారచన పోటీని ప్యూ ఇండియా" అనే అంశం పై ఆగష్టు 1 వ తేదీ నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు.

ఈ పోటీ నాలుగు విభాగాలలో జరుగుతున్నది. అవేచనగా,

i. 18 సంవత్సరాలలోపు వయస్సు వారికి ILC,

ii. 18 సంవత్సరాలలోపు వయస్సు వారికి Envelope

iii. 18 సంవత్సరాలు పై వయస్సు వారికి ILC.

iv. 18 సంవత్సరాలు పై వయస్సు వారికి Envelope ..

ప్రతి విభాగం లోను అత్యుత్తమమైన మూడు లేఖలను ఎంపిక చేసి, మొదటి స్థానం లో నిలచిన వారికి రూ.25,000/- , రెండవ స్థానం లో నిలచిన వారికి రూ.10,000/- మూడవ స్థానం లో నిలచిన వారికి రూ.5,000/- నగదును రాష్ట్ర స్థాయి లో అందజేస్తారు. ఈ 12 మంది రాష్ట్ర స్థాయి విజేతలు, దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల విజేతలతో జాతీయ స్థాయిలో పోటీ పడనున్నారు. జాతీయ స్థాయి విజేతలకు మొదటి స్థానంలో, నిలచిన వారికి రూ.50,000/- , రెండవ స్థానం లో నిలచిన వారికి రూ.25,000/-, మూడవ స్థానంలో నిలచిన వారికి రూ.10,000/- నగదును అందజేస్తారు.

పోటీలో పాల్గొనదలచిన వారు, పైన పేర్కొన్న అంశం పై ఒక చక్కని వ్యాసాన్ని ఏదైనా భాషలో (తెలుగు/హిందీ/ఇంగ్లిష్) ప్రాసి సంబంధిత పోస్టల్ సూపరింటెండెంట్ (Superintendent of posts)కి అక్టోబర్ 31 లోగా పోస్ట్ ద్వారా పంపవలెను.

సంస్కృతి గ్లోబల్ స్కూల్లో ఘనంగా తెలుగు భాష దినోత్సవం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పి బోనంగి లో గల సంస్కృతి గ్లోబల్ స్కూల్ లోతెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సీతా లక్ష్మిమాట్లాడుతూ భుజంతట్టి బుద్ధినేర్పిన అమ్మ బాష మన తెలుగు బాష అని, మస్తిష్క పుస్తకం లో జ్ఞానబాష అయినా తెలుగు బాష తేనెలోలుకు బాషగా.మన పాఠశాలలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకొంది అని అన్నారు. విద్యార్థులు తెలుగు బాష గొప్పతనంను పద్య,గేయ, నాట్య, కథ, కవిత, నాటక రూపం లో ప్రదర్శిస్తూ గురజాడ దేశభక్తికందుకూరి సంస్కరణ. గిడుగు వ్యవహారికం స్థిరించుకొంటూ. ఆటపాటలతో వ్యాకరణాల విన్యాసం తెలుగు బాషతో సాధిద్దాం తెలుగుదనాన్ని గౌరవిద్దాం వెలుగుదనాన్ని స్వాగతిద్దాం అంటూ తెలుగు బాషను కీర్తించారు.

ఈ కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు సోనా శాంతి, వెన్నెల, పూజితలను పాఠశాల సీఈఓ కె. నిశంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన

యలమంచిలి వ్యవసాయ డివిజన్లో శాస్త్రవేత్తల బృందం పర్యటన

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తెగుళ్ళ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ అధ్వర్యంలో కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ విలియం శేఖ, అనకాపల్లి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ వి రాజేంద్రప్రసాద్, యలమంచిలి డీడీఏ రవి ప్రకాష్,ఏవో మోహన్ రావు,డి ఆర్ సి అనకాపల్లి వ్యవసాయాధికారి విజేత, రాంబిల్లి, ఎస్.రాయవరం మండల వ్యవసాయాధికారులు సుమంతా,సౌజన్యలు వరి పొలాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో కలుపు నివారణకు 15 నుంచి 20 రోజుల తరువాత బిస్ పైరి బ్యాక్ సోడియం మందును 0.5మిల్లిలీటర్లు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వరిలో పాడ తెగులుకు ఎకరానికి హెక్స్ కొనజాల్ 400 మిల్లిలీటర్లు లేదా ప్రాఫికొనజాల్ 200మి.లి., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.ఈ పర్యటనలో భాగంగా యలమంచిలిలో కొత్తపాలెం,రాంబిల్లి మండలంలో దిమిలి, మామిడివాడ, ఎస్ రాయవరం మండలంలో తిమ్మాపురం గోకులపాడు గ్రామాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతో పాటుగా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ దేవుడు, సంతోష్, మేఘన, అరుణ,దనరాజు,దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ముఖ్యంగా విద్యార్థులు ఈ విషయంపై అవగాహనతో మెలగాలని డాక్టర్ శ్రావణి బెల్లం సూచించారు. సీఐఐ యంగ్ ఇండియన్స్, గీతం డెంటల్ కళాశాల, ఆస్పత్రి సంయుక్తంగా పరవాడలోని బాలికల హైస్కూల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎఎన్ టీ, చర్మవ్యాధులు, దంతం, జనరల్ విభాగాల్లో 500 మంది విద్యార్థినులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరుగుల కాలంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఆరోగ్యం బాగుంటేనే మానసికంగా దృఢంగా ఉంటామన్నారు. తద్వారా విద్యలో కూడా రాణిస్తారని సూచించారు.

సవర భాషకు ఎనలేని సేవ చేసిన వ్యక్తి గిడుగు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పండితులకు మాత్రమే అర్థమయ్యే గ్రాంథిక భాషలో కాకుండా ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో విద్యా బోధన సాగాలని, అప్పుడే ప్రజలందరూ అభిలాషించే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందని సుదీర్ఘ కాలం వ్యవహారిక భాష కోసం ఉద్యమం నడిపి విజయం సాధించిన మహా మనీషి గిడుగు వెంకట రామమూర్తి అని శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు.సోమవారం నాడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఈ నెల 23 నుండి 29వరకు కళాశాల తెలుగు విభాగం నిర్వహించిన తెలుగు భాషా వారోత్సవాల ముగింపు సభలో ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆనాటి కాలంలోని గ్రాంథిక వాదులను ఎదుర్కొవడానికి గిడుగు అంధ్ర 'పండిత భిషక్కుల భాషా భేషజం','బాలకవి శరణ్యం' వంటి పుస్తకాలను రచించారని ,సవర భాషకు ఎనలేని సేవ చేశారని చెప్పారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రేఖా రామారావు,సీనియర్ అధ్యాపకులు జగ్గారావు ప్రసంగించారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలుగు విభాగం అధ్యాపకుడు సత్యనారాయణ గిడుగు రామమూర్తి జీవితాన్ని,అలాగే ఆయన చేసిన భాషాకృషిని,రచించిన గ్రంథాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉపాధ్యాయుని నాగజ్యోతికి రెండు వెండి పతకాలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలు పొంది చతిస్గడ్ లో జరగబోయే నేషనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించింది.ఈ నెల 25 నుండి 27 వరకు చతిష్ గడ్ రాష్ట్రం భిలాయిలో జరిగిన 29th ఇండియన్ నేషనల్ బెంచిప్రెస్ అండ్ డెడ్లిఫ్ట్ చాంపిషిప్స్ (రా) -2023 లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొన్న నాగజ్యోతి బెంచ్ ప్రెస్, డెడ్లిఫ్ట్ 2 విభాగాల్లో పోటీపడి రెండవ స్థానంలో నిలిచి 2 వెండి పతకాలు సాధించారు. ఈ నేషనల్ స్థాయి పోటీలు నేషనల్ పవర్ లిఫ్టర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (NPF) ఆధ్వర్యంలో బిలాయ్ లోని ఖాళీబాడీ అనే ప్రాంతంలో 25 నుంచి 27వ తారీకు వరకు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు మరియు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి (మహారాష్ట్ర, చత్తీస్గఢ్, గోవా, తమిళనాడు కర్ణాటక ,ఒరిస్సా ,బీహార్ మొదలగు రాష్ట్రాల నుంచి వివిధ కేటగిరీలలో సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చత్తీస్గడ్ రాష్ట్ర ఎమ్పిలు, బాడీబిల్డర్లు, సీనియర్ పవర్ లిఫ్టర్స్, నేషనల్ మ్యాచ్ రిఫరీలు పాల్గొనడం జరిగింది. పతకాలు సాధించిన నాగ జ్యోతి కి ఛత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వం వారు రెండు వెండి పతకాలు, సర్టిఫికెట్లు బహుకరించారు. పతకాలు సాధించిన ఉపాధ్యాయుని నాగజ్యోతిని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు, మాచ్ రిఫరీలు అభినందించారు.

వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిని సత్కరించిన ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా భాద్యతలను స్వీకరించిన నూరిశెట్టి రమణ అప్పారావు ను మంగళవారం పార్లమెంటు సభ్యురాలు బి.వి.సత్యవతి అభినందించారు. ఈ సందర్భంగా అనకాపల్లి పట్టణాభివృద్ధి వృద్ధికై మెమోరాండం యిచ్చి రమణ అప్పారావు మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ ప్రథమ మహిళా పార్లమెంటు సభ్యురాలుగా, నాలుగు స్వర సంచత్సరాలు గా పార్లమెంట్లో అనేక సమస్యలపై తమ వాణిని వినిపించి అనకాపల్లికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిన సత్యవతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అనకాపల్లి బొజ్జన్న కొండ దళ,దిశ మార్చి 13కోట్లతో అభివృద్ధికి, అమృత్ భారత్ స్టేషన్ యోజన పథకం లో అనకాపల్లిని చేర్చి 27 కోట్లుతో రీమొడల్ స్టేషన్ గా తీర్చి దిద్దినందు లకు, కశింకోట గవరపేట వద్ద నున్న శారదా నదిపై పుట్ ఓవర్ బ్రిడ్జి వంతెన నిర్మాణానికి రెండున్నర కోట్లు శాంక్షన్ చేయించి నందులకు, బైపాస్ నూకాలమ్మ ఆర్చి,తోటాడ జంక్షన్ వద్ద అండర్ పాత్ బ్రిడ్జి నిధులు మంజూరుకు, డైట్ సెంటర్ వద్ద చరిత్రలో నిలచి పోయే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్టైటవర్లు నిర్మాణానికి కృషిచేసిన సత్యవతికి అభినందనలు తెలిపారు.

గతంలో దోనె ప్రయాణాల్లో ఎంతో మంది చనిపోతున్న కశింకోట గవరపేట శారదా నదిపై పుట్ ఓవర్ బ్రిడ్జిని త్వరిత గతిన పూర్తి చేయాలని, అనకాపల్లి జిల్లా ఐనందున, అన్నమయ్య పార్కు, శారదా పార్క్, మరి యితర పార్కుల నిర్మాణం, లక్ష్మి దేవిపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరిత గతిన పూర్తి చేసి అనకాపల్లి అభివృద్ధికి తోడ్పడాలని రమణ అప్పారావు సత్యవతమ్మను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విల్లూరి శివనూరి, జిల్లా మహిళా కార్యదర్శి పాట్నూల పద్మ లను కూడా ఎంపీ సత్యవతి సత్కరించారు. సింహాచలం దేవస్థానం సభ్యురాలు అరకు పద్మ, జిల్లా మహిళా కార్యదర్శి పాట్నూల పద్మ, దొడ్డి లక్ష్మి శోభ , మాజీ కౌన్సిలర్స్ కొండూరు రవీంద్రనాథ్, లట్చాలమురళి,కమిషెట్టి సతీష్, వి యస్.గుప్తా,ఏడువాకుల నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఉమాగాంధీ అందరికీ ఆదర్శనీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మురహరరావు ఉమాగాంధీ సహ ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శివాజిపాలెంలోని జిఎంసి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ ఉమాగాంధీ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం విశాఖ నగరానికి ఎంతో కీర్తిదాయకమన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన న్యూఢిల్లీలోని విద్యా భవనంలో భారత రాష్ట్రపతిచే అవార్డు అందుకుంటున్నందుకు ఆమెని మేయర్ అభినందించారు. అంతేకాకుండా జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తోటి ఉపాధ్యాయులలో మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు.

విద్యార్థులకు విద్యాబోధనతోపాటు ఆటపాటలు, మానవీయవిలువలు నేర్పడం పిల్లలకు అర్థమయ్యే విధంగా కథలు చెప్పి వారిని మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ఇటువంటి ఉపాధ్యాయులు మన పాఠశాలలో పనిచేయడం మన అదృష్టంగా భావించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, జివిఎంసి ఉప విద్యాశాఖ అధికారి డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తీరాన్ని శుభ్రం చేసేందుకు 'బీచ్ టెక్ 2000ఎస్'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తీరాల్ని శుభ్రపరిచేందుకు జివిఎంసి సరికొత్త యంత్రాల్ని సమకూర్చుకుంది. రుషికొండ, ఆర్కేబీచ్, భీమిలి తదితర చోట్ల 'ఈకోవైజాగ్'లో భాగంగా తీర ప్రాంతాన్ని శుభ్రం చేయించేందుకు 'బీచ్ టెక్ 2000ఎస్' పేరిట ఐదు వాహనాల్ని రూ.9.98కోట్లతో మూడేళ్ల పాటు లీజుకు తీసుకుంది. మరో వాహనాన్ని 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ.82 లక్షల ఖర్చుతో జివిఎంసి సొంతంగా సమకూర్చుకుంది. బీచ్ క్లీనింగ్ పేరిట ఐదు వాహనాలు నిత్యం తీర ప్రాంతాల్లో తిరుగుతూ వ్యర్థాల్ని ఏరివేస్తాయని, మరో వాహనం స్టాండ్బైగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ వాహనాల పనితీరును ఆర్కే బీచ్లో మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ తీర ప్రాంతానికి ఎంతోమంది పర్యాటకులు సందర్శకులు వస్తారని, విశాఖ తీరం వెంబడి ఉన్న ఇసుకపై వారు సేద తీరుతారని, విశాఖ తీరంలోని ఇసుక పరిశుభ్రంగా ఉంచేందుకు బీచ్ టెక్ 2000ఎస్ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని, ఇసుకలో ఉన్న వ్యర్థాలను వెలికి తీసి ఇసుకను పరిశుభ్రంగా ఉండేటట్లు చేస్తాయని పేర్కొన్నారు. దాదాపు పది కోట్ల వ్యయంతో మూడేళ్లపాటు ఈ యంత్రాలు లీజుకు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, ఎంఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డాక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు కాదు, బాల సైంటిస్టులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు.. సైకిల్తో పనిచేసే గ్రైండర్, మిక్సీ తయారుచేసి

అన్నమయ్య జిల్లా: కరెంటు వినియోగం లేకుండా గ్రైండర్ మిక్సీ తయారుచేసి తమ మేధో శక్తికి తిరుగు లేదంటూ జాతీయ స్థాయిలో నిరూపించుకున్నారు రైల్వే కోడూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు . హిందీలో త్రీ ఇడియట్స్ , తెలుగులో స్నేహితులు సినిమాల చివరలో పిల్లలు తమ మేధో శక్తితో తక్కువ ఖర్చుతో ఉపయోగపడే వస్తువులను తయారు చేసి వాడి వాడకాన్ని చూపిస్తారో అదే విధంగా సైకిల్ తొక్కుతుంటే గ్రైండర్, మిక్సీలు పనిచేసే విధంగా రైల్వేకోడూరు విద్యార్థులు వాటిని తయారు చేసి అందరినీ అబ్బురపరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తమ ప్రతిభను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ వారికి అందుబాటులో ఉన్న పరికరాలతో అతి తక్కువ ఖర్చుతో మహిళలకు ఎంతో అవసరం అయిన మిక్సీని గ్రైండర్ను కరెంట్ పనిలేకుండా చక్కగా పని చేసేలా తయారు చేసి అందరితో ఔరా అనిపించుకున్నారు. సైకిల్తో తిరిగే గ్రైండర్, మిక్సీలు పనిచేసే విధానం వలన ఆరోగ్యానికి ఆరోగ్యం పైగా కరెంట్ బిల్ లేదు. ఇదంతా చూసిన పాఠశాల తొటి విద్యార్థులు, చుట్టుపక్కల ప్రజలు.. విష్ణు వర్ధన్ , తేజేశ్వర్ అనే విద్యార్థులను శభాష్ అంటున్నారు. అంతేకాక సైకిల్ పనిచేసే ఈ రెటండు పరికరాలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో వీరి ప్రతిభ జాతీయస్థాయిలో కూడా మెరవనుంది.

సైన్స్ టీచర్ ప్రోత్సాహంతోనే ఈ పరికరాల తయారీ..

సైకిల్తో తిరిగే గ్రైండర్, మిక్సీ లాంటి పరికరాల తయారీకి తమ గురువు సైన్స్ టీచర్, వెలిన్జెజర్ ప్రోత్సాహించారని విద్యార్థులు విష్ణు వర్ధన్, తేజేశ్వర్ అన్నారు. తమకు సైన్స్పై ఉన్న మక్కువను గమనించిన టీచర్ మరింత ప్రోత్సాహాన్ని అందించడంతో ఈ పరికరాలు తయారు చేశామని విద్యార్థులు అన్నారు. ప్రస్తుత కాలంలో కరెంట్ వినియోగం ఎక్కువైందని అంతేకాక.. ఇంట్లో ముఖ్యంగా వాడే గ్రైండర్ , మిక్సీలు ఎక్కువ కరెంట్ వినియోగించుకుంటాయని అందుకే కరెంట్తో పనిలేకుండా చక్కగా సైకిల్ తొక్కుతూ గ్రైండర్, మిక్సీని వాడటం వలన ఆరోగ్యంతో పాటు కరెంట్ కూడా సేవ్ అవుతుందని విద్యార్థులు తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సైకిల్ గ్రైండర్ , సైకిల్ మిక్సీ

జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు విష్ణువర్ధన్, తేజ్వర్ చేసిన పరికరాలు ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు, రైల్వే కోడూరు వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ సైన్సు టీచర్ వేవరాల విలినెజర్ ప్రోత్సాహంతో పాటు ఆయన సలహాలు సూచనలతో ప్రజా ఉపయోగకరమైన పరికరాలను కనిపెట్టారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఈ చిన్నారులు తెలివి జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశవ్యాప్తంగా ఇలాంటి కాలుష్యం విద్యుత్ అవసరంలేని పరికరాలను వినియోగించేలా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇటువంటి అద్భుత ప్రతిభ కనబరుస్తున్న చిన్నారులను ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు చేయగలరని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

చచ్చి దెయ్యమై పీడిస్తా

11 పేజీల లెటర్ రాసి ఇంటర్ విద్యార్థిని ఆత్మాహత్యాయత్నం

విజయవాడ: ఆమె క్లాస్లో టాపర్.. ఎప్పుడూ చలాకీగా ఉంటుంది. దీంతో చదువుకుంటే బాగుపడతావు.. ఏదో ఒక ఉద్యోగం వస్తుందమ్మా.. మా అందర్ని నువ్వు మంచిగా చూసుకోవచ్చు.. అంటూ తల్లిదండ్రులు ఆమెను కాలేజీలో చేర్పించారు. ఇప్పుడు సెకండియర్ చదువుతోంది. అయితే, ఆ యువతి ఇంటి దగ్గర ఉన్న ఓ అబ్బాయిని ప్రేమించింది. చివరకు ప్రేమలో విఫలం అయ్యి ఆత్మహత్యాయత్నం చేసింది. తాను ప్రేమించిన వ్యక్తి మరో యువతిని ప్రేమిస్తున్నాడంటూ మనస్తాపానికి గురైన ఇంటర్ విద్యార్థిని, కొద్ది కాలంగా కళాశాలకు వెళ్లటం మానేసింది. చివరకు ఆ విద్యార్థిని నిన్న ఉదయం కళాశాల నాలుగోవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి కలశాల బిల్డింగ్ పై నుంచి దూకిన ఘటన ఏపీలోని విజయవాడలో చోటుచేసుకుంది. క్లాసులో టాపర్ అయిన యువతి విజయవాడ అంబాపురంలో ఉంటూ ఓ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. కొద్దీ రోజులుగా కళాశాలకు రావటం మానేసిన ఆ యువతి.. నిన్న ఉదయం కళాశాలకు వెళ్లింది. క్లాస్ 8 గంటలకైతే 6 గంటలకే వాకర్స్ తో కాలేజ్లోకి ప్రవేశించింది. అనంతరం 4వ అంతస్తు నుంచి కిందకు దూకేసింది. యువతిని గమనించిన వాకర్స్ ఆమెను హుటాహుటిన ఆస్పత్రిలో జాయిన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కళాశాల భవనంపై నుంచి దూకటంతో తీవ్ర గాయాలైన ఆ యువతి కోమాలోకి వెళ్లింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. 24 గంటలైతే కానీ కండిషన్ చెప్పలేమని, ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని వైద్యులు తెలిపారు. అయితే, ఆ యువతి ఆత్మహత్యకు ప్రేమలో విఫలం అవ్వటమే ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఇంటి దగ్గరే ఉన్న యువకుడిని ఆ అమ్మాయి ప్రేమిస్తోంది. ఈ క్రమంలో కొంత కాలంగా ఆ యువకుడు మరో యువతిని ప్రేమిస్తున్నట్లు ఆమెకు తెలిసింది. దీంతో మనస్తాపానికి గురైన ఆ యువతి కాలేజ్ కు వెళ్ళటం మానేసింది. దిగులుగా ఆరోగ్యం బాగోలేక ఇంటి వద్దే ఉంటూ.. నిన్న చనిపోవాలనుకుని 11 పేజీల సూసైడ్ నోట్ కూడా రాసింది.

(ప్రేమలో విఫలం అయ్యాను నేను ప్రేమించిన వ్యక్తి మరో యువతిని ప్రేమిస్తున్నాడు, నాకు చదువుపై ఇంట్రెస్ట్ లేదు, నా తప్పు లేకున్నా ఇంట్లో నన్నే నిందిస్తున్నారంటూ ఆమె ఆవేదనను ఆ లేఖలో ప్రస్తావించింది. నన్ను ఇబ్బంది పెట్టిన వారిని చనిపోయి దెయ్యమై పీడిస్తానంటూ లేఖలో హెచ్చరించింది. సూసైడ్ నోట్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సామాజిక సేవకుడు పుల్లేటి గణేష్ జన్మదిన వేడుకలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ జన్మదిన సందర్భంగా స్నేహితులు విద్యార్థులు అభిమానులు వివిధ సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక ప్రేమ సమాజంలో వృద్ధులకు పిల్లలకు పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేశారు అలాగే గుడి దగ్గర ఉన్న బిచ్చగాళ్లకు బట్టలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పుల్లేటి గణేష్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను సామాజిక స్పృహతో జరుపుకోవాలని సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజంలో అన్యోన్యత పెరుగుతుందని తెలియజేస్తూ ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని సంరక్షించే ప్రక్రియ చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

ఘనంగా తెలుగు బాషావేత్త గిడుగు రామ్మూర్తి జయంతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు భాషా వైభవానికి పునాదులు వేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ సమావేశ మందిరంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున, డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి, పరిపాలనాధికారి ఈశ్వరరావు, డి ఎల్ డి వొ పూర్ణిమాదేవి , సమాచార శాఖ ఆర్డీడీ వి. మణిరామ్ , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు బాషా ఔన్నత్యాన్ని చాటిచెప్పిన గొప్పవ్యక్తిని అన్నారు. గ్రాంథిక బాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక బాషలోకి తీసుకువచ్చి నిత్యవ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని, వీలును తెలియజెప్పిన మహనీయుడని అన్నారు. వ్యవహారిక భాషా ఉద్యమానికి మూలపురుషుడుగా , బహు భాషా శాస్త్రవేత్తగా, చరిత్రకారుడిగా, సంఘ సంస్కర్తగా గిడుగు రామ్మూర్తి నిలిచారని ఆయన జయంతి ఆగస్టు, 29వ తేదీన తెలుగు భాషాదినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి, పరిపాలనాధికారి ఈశ్వరరావు, డి ఎల్ డి వొ పూర్ణిమాదేవి , సమాచార శాఖ ఆర్డీడీ వి. మణిరామ్ జిల్లా అధికారులు శ్రీ గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు గుడ్‌న్యూస్.. భారీగా తగ్గనున్న వంట గ్యాస్ ధర

సామాన్య ప్రజలకు కేంద్రం త్వరలో శుభవార్త చెప్పబోతోంది. వంటగ్యాస్ ధరలను రూ.200 వరకు తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. త్వరలో సిలిండర్‌పై రూ.200 తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం ప్రకటించబోతోంది. విపక్షాలకు వంటగ్యాస్ ధరలు అయుధంగా మారాయి. అతి త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల జరగబోతున్నాయి. గ్యాస్ ధరలు జనంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్న నివేదికలతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకోబోతంది.

రక్షా బంధన్ సందర్భంగా మోదీ ప్రభుత్వం చౌకైన ఎల్‌పీజీ సిలిండర్లను బహుమతిగా ఇవ్వవచ్చు. ద్రవ్యోల్బణంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీదైన ఎల్‌పీజీ సిలిండర్ల చుట్టూ, దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను రూ.200 తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ ప్రయోజనం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

మహిళలకు రాఖీ కానుకను ఇవ్వనున్న మోదీ ప్రభుత్వం

మరో 24 గంటల్లో గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. మోదీ ప్రభుత్వం దీన్ని మహిళలకు రాఖీ కానుకగా ఇవ్వగలదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పుడు దేశీయ వంట గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలకు చేరుకుందని గతంలో మీకు తెలియ జేశాం. గత కొన్ని నెలల్లో పెట్రోలియం కంపెనీలు చాలా మంచి ఆదాయాన్ని ఆర్జించాయని.. దీని కారణంగా మొత్తం నష్టాన్ని కూడా లాభంగా మార్చారు. గ్యాస్ సిలిండర్ల ధరను తగ్గించడం ద్వారా మోదీ ప్రభుత్వం ఇప్పుడు సామాన్య ప్రజలకు ఈ బహుమతిని ఇవ్వవచ్చు.

వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర ఆగస్టు నెలలోనే తగ్గించబడిందని తెలియజేద్దాం. ప్రభుత్వం ?100 తగ్గించింది. దీని తర్వాత సిలిండర్ ధర రూ.1680కి తగ్గింది. వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ 19 కిలోలు.

మార్చి నుంచి సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు..

ప్రస్తుతం, దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ ధర (14.2 కిలోలు) దేశంలో దాదాపు రూ.1100గా ఉంది. దీని ధర ఢిల్లీలో రూ.1103, ముంబైలో రూ.1102.50, చెన్నైలో రూ.1118.50, కోల్‌కతాలో రూ.1129. మార్చి నుంచి గృహోపకరణాల గ్యాస్ సిలిండర్ల ధరలు పెరగడం, తగ్గడం లేదు. వాణిజ్య సిలిండర్ ధర తరచుగా హెచ్చుతగ్గులకు గురవుతుంది. వాణిజ్య సిలిండర్ల (19 కిలోలు) ధరలు ఆగస్టు 1 నుంచి యథాతథంగా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో 19 కిలోల సిలిండర్ ధర ఢిల్లీలో రూ.1680గా ఉంది. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతూ వచ్చాయి. అలాగే దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు కూడా చాలా కాలంగా స్థిరంగా ఉన్నాయి.

ఇకో-వైజాగ్ అభివృద్ధికి ప్రజాస్పాందన స్ఫూర్తిదాయకం - మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇకో-వైజాగ్ అభివృద్ధికి ప్రజాస్పందన స్ఫూర్తిదాయకమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం జివిఎంసి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుండి నిర్వహించిన ఇకో-వైజాగ్ వాక్ కార్యక్రమంలో బీసీసిఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, ఇండియన్ క్రికెటర్ శ్రీకర్ భరత్, ఎసిఎ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఇకో-వైజాగ్ అభివృద్ధికి ప్రజా స్పందన అమోఘమని స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మొదటి ర్యాంకు కృషికి, సుందర విశాఖను మరింత ఆకర్షణయంగా తీర్చిదిద్దడానికి, ప్లాస్టిక్ నిర్మూలనకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొదలైనవి విశాఖ ప్రజలకు అందించాలనేదే లక్ష్యమని పేర్కొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుందర విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి ఎంతో కృషి చేస్తుందని అలాగే ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు చేపట్టి దేశంలోనే విశాఖ ఆదర్శ నగరంగా నిలుస్తుందని తెలిపారు.

తదుపరి బీసీసిఐ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 70 సంవత్సరాలు ఆయన సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. విశాఖ నగరం ఎటు చూసినా సుందరంగా కనిపిస్తుందని, విశాఖ అందాలు పర్యాటకులకు, సందర్శకులకు ఎంతో అద్భుతంగా ఉంటుందని, ఇకో-వైజాగ్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, భారతదేశంలోనే విశాఖ నగరం స్వచ్ఛతలోనూ, పర్యావరణంలోనూ ఉత్తమ నగరంగా గుర్తింపు పొందుతుందని జోష్యం చెప్పారు.

తదుపరి ఇండియన్ క్రికెటర్ శ్రీకర్ భరత్ మాట్లాడుతూ విశాఖనగర ప్రజలు చాలా మంచివారని, నగర సుందరీకరణకు వారి సహకారం ఎనలేనిదని, స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో విశాఖ మొదటి ర్యాంకు సాధిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ నిర్మూలన మొదలైన కార్యక్రమాలు జివిఎంసి పెద్ద ఎత్తున నిర్వహించి విశాఖను స్వచ్ఛత వైపు నడిపిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విశ్వనాథ, జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోన్ల కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, సింహాచలం, మల్లయ్య నాయుడు, జివిఎంసి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో న్యాయం చేయాలని కె కె రాజుని కోరిన ముస్లిం పెద్దలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అక్కయ్యపాలెం రోడ్డు విస్తరణలో ఉన్న మసీదులు సమీపంలో ఉన్న షాపులు అలాగే ముస్లింల సంబంధించిన స్మశానవాటిక తొలగించకుండా మాకు న్యాయం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజుని ముస్లిం పెద్దలు కోరారు.

ఈ మేరకు మంగళవారం అక్కయ్య పాలెం తాజ్ బ్యాగ్ మసీదు వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ విషయమే గతంలో ఈ విషయమై జివిఎంసి కమిషనర్‌కి మరియు వైఎస్ఆర్‌సిపి రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డికి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని అన్నారు.మరలా ఒకసారి మాట్లాడి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, పీలా వెంకటలక్ష్మి, షేక్ జుబైర్, ముస్లిం మహీద్ పెద్దలు రాము,అబిట్, యాసిన్,అస్లాం, నూబ్ మరియు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా డైట్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డ్రైట్ కళాశాలలో అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ దాడి రత్నాకర్ పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రత్నాకర్ తదితరులు జ్యోతి ప్రజ్వలనచేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఒలింపిక్స్‌లో ధ్యాన్‌చంద్ మూడు సార్లు బంగారు పతకాలు సాధించి భారతదేశానికి ఎంతో ప్రతిష్టలు తెచ్చిపెట్టారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎన్నో పతకాలు సాధించిన ధ్యాన్‌చంద్ మనదేశ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. క్రీడాకారులంతా మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అలాగే 50ఏళ్ల క్రితమే బెల్లం ఉత్పత్తిలో రెండవ స్థానంలో నిలిచిన అనకాపల్లికి ఆసియాలోనే మంచి గుర్తింపు ఉందన్నారు. కళ, రాజకీయ, సాంస్కృతిక, క్రీడారంగాల్లోనూ అనకాపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అలాగే స్వర్ణీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో రాష్ట్ర మంత్రి దాడి వీరభద్రరావు అధ్వర్యంలో మొదటిసారిగా జాతీయస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించిన ఘనత అనకాపల్లికి దక్కిందన్నారు. ఖోఖోలో దివంగత వ్యాయామ ఉపాధ్యాయుడు దొడ్డి అప్పారావు మాస్టారు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు అనకాపల్లికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారన్నారు. అలాగే అనకాపల్లిలో నూతనంగా ఏర్పడిన అన్ని క్రీడల అసోషియేషన్లు గ్రామ, పట్టణ, జిల్లాస్థాయిలలో పోటీలు నిర్వహించి ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీయాలన్నారు. అసోషియేషన్లు అన్నీకూడా ఒకేచోట ఉండేలా కూడా ఆనవంతు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రీడలను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతోనే డ్రైట్ కళాశాలలో కూడా అన్ని రకాల క్రీడల్లోనూ విద్యార్థులకు కోచ్‌ల ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. నిరుపేద కుటుంబాలలో పుట్టి డబ్బులు లేకపోయినా మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగిన వారందరూ ఉన్నారని, వారిలో ఒకరు మన రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒక ఉదాహరణ అన్నారు. అలాగే సినీ రంగంలో కూడా అనకాపల్లి ప్రాంతం నుంచి సిరివెన్నెల సీతారామ శాస్త్రి, మల్లిఖార్జునరావు వంటి వారెందరో రాణించారన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు రచించిన పలుకే బంగారు మాయే నాటకానికి జాతీయస్థాయి అవార్డు పొంది అనకా పల్లికి మంచి గుర్తింపు తీసుకువచ్చిం దన్నారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను అన్నివిధాలా కృషి చేస్తానని రత్నాకర్ పేర్కొన్నారు. ఇంకా పలువురు అతిథులు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జాతీయ క్రీడా దినోత్సవం రోజున ఇటువంటి సన్మాకం ఏర్పాటు చేసిన రత్నాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం క్రీడాకారులను, క్రీడా అసోషియేషన్‌ల ప్రతినిధులను రత్నాకర్ చేతులమీదుగా ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ వేడుకల్లో ఒలింపియన్ వెయిట్ లిఫ్టర్ ఎంవీ మాణిక్యాలు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఇండియన్ బాక్సింగ్ టీమ్ కోచ్ జి.వెంకటేశ్వరరావు, అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్, విశాఖ ఒలింపిక్ అసోషియేషన్ కార్యదర్శి కె.సూర్యనారాయణ, బాడీ బిల్డర్, సిల్వర్ మెడలిస్టు, మిస్టర్ పరశ్శ్ ఏషియా 2022 ఎన్.మారు నాయుడు, బాడీ బిల్డర్ సిలపరశెట్టి బాబీ, డీఎస్‌డీవో ఎల్.రమణ, కళాశాల ప్రిన్సిపల్ ఆర్.వైకుంఠరావు, విశాఖ స్విమ్మింగ్ అసోషియేషన్ సెక్రటరీ మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈ సంవత్సరం రక్షాబంధనము కట్టుటకు & నూతన యజ్ఞోపవీత ధారణకు శుభసమయం

రవి దణ్యంరాజు, జ్యోతిష్యులు. సెం. 8919761753

విశాఖపట్టణము ప్రాంతము వారికి:-

రక్షాబంధనము కట్టుటకు

ఆగస్టు 30వ తేదీ *రా. 09.35 - రా. 10.03. (లేదా) రా. 11.01 - 11.58.

నూతన యజ్ఞోపవీత ధారణకు & రక్షాబంధనము కట్టుటకు -

ఆగస్టు 31వ తేదీ ఉ. 06.19 - ఉ. 06.55.

హైదరాబాదు ప్రాంతము వారికి:-

రక్షాబంధనము కట్టుటకు

ఆగస్టు 30వ తేదీ *రా. 09.35 - 10.22 (లేదా) రా. 11.30 - 12.17

నూతన యజ్ఞోపవీత ధారణకు & రక్షాబంధనము కట్టుటకు -

ఆగస్టు 31వ తేదీ ఉ. 06.02 - 07.04

ముంబాయి ప్రాంతము వారికి:-

రక్షాబంధనము కట్టుటకు

ఆగస్టు 30వ తేదీ *రా. 09.35 - 10.44 (లేదా) రా. 11.41 - 12.39

నూతన యజ్ఞోపవీత ధారణకు & రక్షాబంధనము కట్టుటకు -

ఆగస్టు 31వ తేదీ ఉ. 06.23 - 07.04

గుర్గావ్ ప్రాంతము వారికి:-

రక్షాబంధనము కట్టుటకు : ఆగస్టు 30వ తేదీ రా. 10.28 - 11.25

నూతన యజ్ఞోపవీత ధారణకు & రక్షాబంధనము కట్టుటకు -

ఆగస్టు 31వ తేదీ ఉ. 05.59 - 07.01

బరంపురం ప్రాంతము వారికి:-

రక్షాబంధనము కట్టుటకు

ఆగస్టు 30వ తేదీ *రా. 09.33 - 09.58 (లేదా) రా. 11.35 - 12.33

నూతన యజ్ఞోపవీత ధారణకు & రక్షాబంధనము కట్టుటకు -

ఆగస్టు 31వ తేదీ ఉ. 05.57 - 06.37

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776